వైఎస్ఆర్-అన్నమయ్య
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
ఆదివారం 20 అక్టోబర్ 2024

## అంతర్ విశ్వవిద్యాలయ కబడ్డీ పోటీలకు ఎఐటిఎస్ విధ్యార్ధినుల ఎంపిక

రాజంపేట అర్బన్, అక్టోబర్ 19, ప్రభాతవార్త:
రాజంపేట అన్నమాచార్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ ఇద్దరు విధ్యార్థినులు దక్షిణ మండలం అంతర్ విశ్వవిద్యాలయ కబడ్జి(మహిళలు) పోటీలకు ఎంపిక అయ్యారు. చిత్తూరు ఎస్.వి.సి.ఐ కళాశాలలో జరిగిన దక్షిణ మండలం అంతర్ విశ్వ విద్యాలయ కబడ్డి మహిళల పోటీలు జరిగాయి. ఈ పోటీల్లో జి.మానస(ఎలక్ట్రికల్ ఇంజనీరింగ్), కె.అకిలా రెడ్డి(కంప్యూటర్ సైన్స్ ఇంజనీరింగ్)లు తమిళనాడులోని అలగప్ప విశ్వవిద్యాలయంలో జరగనున్న దక్షిణ మండలం అందర్ విశ్వవిద్యాలయ పోటీలలో పాల్గొననున్నారు. విధ్యార్థినుల క్రీడా ప్రతిభను అన్నమాచార్య ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ అండ్ సైన్సెస్ కాలేజి ప్రిన్సిపాల్ డా.ఎస్.ఎం.వి నారాయణ, సి.యల్లారెడ్డి, డా.బి. నాగముని, సైఫుల్లా, హెచ్ఓడీలు అభినందనలు తెలిపారు.



## బాధితురాలికి మెరుగైన వైద్యం అందిస్తాం

:బాధిత కుటుంబానికి అండగా ఉంటాం
:మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువనేత రితేష్‌రెడ్డి



బద్వేలు , అక్టోబర్ 19 ప్రభాతవార్త:
గోపవరం మండలం సెంచరీ ప్లైవుడ్ సమీపంలో దస్తగిరమ్మ అనే బాలికపై నిప్పంటించిన ఘటన తమను తీవ్రంగా కలచివేసిందని ప్రభుత్వం తరపున బాధితురాలికి మెరుగైన చికిత్స అందిస్తామని మాజీ ఎమ్మెల్యే విజయమ్మ, యువనేత రితేష్‌రెడ్డిలు అన్నారు. విద్యార్థినిపై నిప్పటించి హత్యాయత్నానికి పాల్పడిన వ్యక్తిని కఠినంగా శిక్షించాలని కోరారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు సంఘటనపై ఆరా తీస్తున్నారని ఎస్పీ హర్షవర్దన్ రాజుకు సంఘటనపై చర్యలు తీసుకోవాలని సూచించినట్లు తెలిపారు. ఎస్పీతో కూడా మాట్లాడడం జరిగిందని వీలైనంత త్వరగా నిందితుడిని పట్టుకుని చట్టపరంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని ఎస్పీని కోరినట్లు విజయమ్మ, రితేష్‌లు తెలిపారు.

# బాలికకు నిప్పంటించి హత్యాయత్నం

: ప్రాణాలతో కొట్టుమిట్టాడుతున్న యువతి
: ఘటనపై దర్యాప్తు చేస్తున్న ఎస్పీ
: నిందితుని కోసం నాలుగు ప్రత్యేక బృందాలతో గాలింపు
: చికిత్స కొరకు కడప రిమ్స్‌కు తరలింపు



బద్వేలు , అక్టోబర్ 19 ప్రభాతవార్త:
గోపవరం మండలం సెంచరీ ప్లైవుడ్ పరిశ్రమ సమీపంలోని అటవి ప్రాంతంలో దస్తగిరమ్మ అనే మైనర్ బాలికకు నిప్పంటించిన ఘటన శనివారం బద్వేలు సమీపంలో చోటు చేసుకుంది. వివరాలలోకెళితే బద్వేలు పట్టణంలోని రామాంజనేయనగర్‌కు చెందిన దస్తగిరమ్మ ఓ ప్రైవేటు కళాశాలలో ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం చదువుతోంది. అదేవీధికి చెందిన విఘ్నేష్ అనే యువకుడితో కొన్ని సంవత్సరాల నుంచి పరిచయమేర్పడింది. అయితే విఘ్నేష్ ప్రవర్తన సరిగాలేని కారణంగా దూరంగా ఉన్నట్లు బాధితురాలు తెలిపింది. విఘ్నేష్ ఒక అమ్మాయితో పరిచయం చేసుకుని వివాహం చేసుకుని గర్భవతిని చేసినట్లు సమాచారం. అయితే దస్తగిరమ్మను ప్రేమపేరుతో వేదించేవాడు. ఈ మధ్యకాలంలో దస్తగిరమ్మకు ఫోన్‌చేసి భార్యను వదిలేస్తాను నాతో రావాలని తెలిపాడు. మాట్లాడేందుకు దస్తగిరమ్మ శనివారం ఆటో ఎక్కి పాలిటెక్నిక్ కళాశాల వద్దకు వెళ్లగా అక్కడ విఘ్నేష్ ఆటోలో ఎక్కి ఇరువురు సెంచరీ ప్లైవుడ్ పరిశ్రమ సమీపంలోని అటవి ప్రాంతంలోకి వెళ్లారు. అక్కడ ఎలాంటి సంఘటన చోటు చేసుకుందో తెలియదుకాని మాటామాటా పెరిగి ఘర్షణ చోటు చేసుకుందో లేక ఇతరులు ఎవరైనా ఉన్నారా అనే విషయం తెలియదు. దస్తగిరమ్మకు విఘ్నేష్ స్వయంగా నిప్పంటించినట్లు తన వాంగ్మూలంలో తెలిపింది. నిప్పంటించిన కొద్దిసేపటికి దస్తగిరమ్మ అరుపులు విని చుట్టుపక్కల వారు పరుగులు పెట్టారు. అక్కడికి వచ్చి చూసేసరికి దస్తగిరమ్మకు ఉన్న మంటలను అర్పివెంటనే పోలీసులకు సమాచారం అందించారు. సంఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు దస్తగిరమ్మను ప్రథమ చికిత్స కొరకు బద్వేలు ప్రభుత్వాసుపత్రికి తరలించగా 80 శాతం గాయాలు కావడంతో కడప రిమ్స్‌కు తరలించారు.

ఎస్పీ మాట్లాడుతూ : సెంచరీ ప్లైవుడ్ సమీపంలో దస్తగిరమ్మపై జరిగిన ఘటన గురించి ఎస్పీహర్షవర్దన్ రాజు మాట్లాడుతూ ఇంటర్మీడియట్ చదువుతున్న దస్తగిరమ్మను విఘ్నేష్ అనే వ్యక్తితో పరిచయముంది. ఈ మధ్యకాలంలో విఘ్నేష్‌కు వివాహమైందని అయినప్పటికీ దస్తగిరమ్మను మాట్లాడేందుకు రావాలని చెప్పడంతో శనివారం ఇరువురు సెంచరీ ప్లైవుడ్ పరిశ్రమ వద్దకు వెళ్లారు. అక్కడ ఎలాంటి సంఘటన చోటు చేసుకుందో తెలియదు కాని దస్తగిరమ్మకు నిప్పంటించాడు. ఇది ఒకరు చేశారా లేక ఎవరైనా ఉన్నారనేదానిపై ఆరా తీస్తున్నామన్నారు. ఇప్పటికే జరిగిన ఘటన ప్రాంతాన్ని పరిశీలించామని పూర్వాపరాలు తెలుసుకుని కేసును దర్యాప్తు చేస్తున్నామని, నిందితుడి కోసం 4 పోలీసు బృందాలుగా గాలింపు చర్యలు చేపట్టినట్లు, త్వరలో పూర్తి వివరాలు తెలియజేస్తామన్నారు.



**ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరా :**
ఇంటర్మీడియట్ విద్యార్థి దస్తగిరమ్మపై నిప్పంటించిన ఘటనపై ముఖ్యమంత్రి చంద్రబాబు ఆరాతీశారు. విద్యార్థినికి మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు. అలాగే ఘటనకు పాల్పడిన నిందితుడిని అరెస్టు చేయాలని ఎస్పీకి ముఖ్యమంత్రి ఆదేశాలు జారీ చేసినట్లు సమాచారం.

## బైక్‌పై తీసుకెళ్ళి గ్రామ శివార్లలో యువకుడు దారణహత్య

మదనపల్లెక్రైం, అక్టోబర్ 19 ప్రభాతవార్త :
కురబలకోట గ్రామ శివార్లలో యువకుడు కురబలకోటకు చెందిన వేంపల్లి బాబ్జి కుమారుడు వేంపల్లి ఖాదర్‌బాషా(27) దారుణహత్యకు గురైనట్లు స్థానికులు తెలిపారు. కుటుంబ సభ్యుల కథనం మేరకు వివరాలిలావున్నాయి. శుక్రవారం రాత్రి 7.30గంటలకు నమాజ్ చేసుకొని ఇంటికి వచ్చి సెల్ చార్జింగ్ పెట్టాడని తెలిపారు. వెంటనే ఫోన్‌రావడంతో ఇంటి దగ్గర ఉన్నాను అంటూ పోన్ చేసిన వారికి చెప్పినట్లు తెలిపారు. గుర్తు తెలియని వ్యక్తులు బైక్‌పై తీసుకెళ్లి గ్రామ శివారులోని రైల్వేగేటు వద్ద దారుణంగా హత్యచేసి పరారైనట్లు అనుమానిస్తున్నారు.పోలీసులు సమాచారం అందుకొని సంఘటనా స్థలానికి ముదివేడు ఎస్ఐ దిలీప్ కుమార్‌లు చేరుకొని ఖాదర్‌బాషా చింతకాయల వ్యాపారం చేస్తూ కుటుంబానికి పెద్దదిక్కుగా ఉంటూన్నాడని తండ్రి బోరున విలపించారు. సంఘటనా స్థలాన్ని డిఎస్‌పి దర్బార్ కొండయ్య, సిఐ రమేష్‌కుమార్, డాగ్‌స్కాడ్ ద్వారా సంఘటనా స్థలాన్ని పరిశీలించారు. ముదివేడు ఎస్ఐ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. మృతదేహాన్ని మదనపల్లె జిల్లా ఆసుపత్రి మార్చురీకి తరలించారు.



హత్యకు గురైన ఖాదర్‌బాషా

## వారికి చెత్త - మూగ జీవుల మృత్యు వాతకు మేత....

ముస్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం - వీధుల్లో మురికి నిలువుటద్దం...



రాజంపేట,అక్టోబర్ 19,ప్రభాతవవార్త :
పట్టణంలో ప్రజలు వీధుల్లో వేసే రకరకాల వ్యర్థ పదార్థాలు వారు చెత్తగా చూస్తే అది మూగజీవుల మృత్యువాతకు మేతగా మిగులుతుంది. ముస్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యంతో వీధుల్లో మురికి ప్రజలకు నిలువుటద్దంగా నిలుస్తుందనడంలో ఏ మాత్రం అతిశయోక్తి కాదు. ప్రభుత్వాసుపత్రుల్లో, ప్రైవేటు ఆసుపత్రుల్లో పడవేసే కాలం చెల్లిన మందులు, వాడి పడేసిన సూదులు, సిరంజిలు, వంటి పలు రకాల చెత్తా చెదారాలను రోడ్ల పైన చెత్త కుప్పల్లో పడేస్తున్నారు. ఈ పట్టణ ప్రాంతంలో ముందే ముస్సిపాలిటీ అధికారులు అపరిశుభ్రతను నిలువ ఉంచడం, శుభ్రతను పాటించకపోవడం ఆనవాయితీగా మారిందనే చెప్పవచ్చు, ఇలాంటి చెత్తా చెదారం ఆసుపత్రి నుంచి పడేసే సూదులు, మందులను మేత లేక చెత్తకుప్పల పై మేసే వీధుల్లో తిరుగాడే మూగజీవులు 'ఆకలి రుచెరుగదు నిద్ర సుఖమెరుగదు' అన్న సామెతగా మూగ జీవులకు ఎన్నో రోజులుగా చాలీచాలని ఆహారం, ఆకలితో కడుపు నింపుకునేందుకు చెత్తా చెదారాన్ని తినేందుకు కూడా సిద్దపడి వీధుల్లో రోడ్లపై పడేసిన ఇలాంటి వాటిని తిని మృత్యువాత పడుతున్నట్లు తెలుస్తోంది. అనారోగ్యాన్ని చంపి ఆరోగ్యాన్నిచ్చే వైద్యశాఖలకు చెందిన వారే అక్కడ వాడే సూదులు, మందులు ప్రమాదమని తెలిసి రోడ్ల పైన చెత్త కుండీలలో వేయించి మూగజీవుల ప్రాణాలను నిలువునా బలి కొంటున్నారంటే వీరికి ఇంతకంటే పాపం ఇంకోటుండదనే చెప్పవచ్చు. వాటిని చూస్తున్నా ముస్సిపాలిటీ శాఖ అధికారులు వాటి పట్ల నిర్లక్ష్యం వహించడం మరీ ధారుణం. కోట్లాది రూపాయలు ఆదాయ నిధులు ముస్సిపాలిటీలో ఉన్నప్పటికీ ప్రధానంగా చేపట్టాల్సిన పారిశుద్యం పనుల పట్లే వీరి నిర్లక్ష్యం చూపడం అత్యంత దారుణం ఈ మురికి కూపాలు ఎక్కడో కాదు పట్టణంలోనే ప్రధాన రోడ్ల పక్కన ఉర్దూ పాఠశాల వద్ద పాత బస్టాండు, హోటళ్ళు, కూరగాయల దుఖాణాల వద్ద, పార్కు వీధుల్లోనూ, రైల్వేస్టేషన్ రోడ్ల పైనే మూగజీవులకు ప్రాణాంతకంగానూ పట్టణంలో నివశించే ప్రజలకు అనారోగ్యం మైన హానికరంగాను ప్రతి రోజు ప్రజలకు నిలువుటద్దంలా ఇవి దర్శనమిస్తుండడం అత్యంత దారుణం. ప్రస్తుత వర్షాకాల పరిస్థితుల్లో ఒక వైపు సీజనల్ వ్యాధులు, మరోవైపు డెంగూ, మలేరియా, చికెన్‌గున్యా వ్యాధులు ప్రభలుతుంటే వాటి పట్ల ప్రజలకు ఆరోగ్య సూచనలు ఇవ్వాల్సిన ఆరోగ్య శాఖ వారి తీరు ఒకరకమైన దారుణంగా ఉంటే ఏరోజు కారోజు పట్టణంలో పరిశుభ్రత పనులు చేపట్టి ప్రజలకు అనారోగ్యం హాని కలగకుండా చర్యలు తీసుకోవాల్సిన ముస్సిపాలిటీ అధికారులు అత్యంత దారుణంగా వ్యవహరిస్తున్నట్లే తెలుస్తోంది. వీరికి ప్రజలు ఎంత మొర పెట్టుకున్నా ఆ శాఖాధికారుల తీరు చెవుటివాని చెవిలో శంఖం ఊదినట్లే ఉంది కానీ చర్యలు చేపట్టే దాఖలాలే లేవని పట్టణ ప్రజలు ఆరోపిస్తున్నారు.

## చెయ్యేరు నదిలో 770క్యూసెక్కుల నీటి ప్రవాహం

లోతట్టు ప్రాంత రైతుల్లో ఆనందం

రాజంపేట అర్బన్, అక్టోబర్ 19, ప్రభాతవార్త:
అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయిన తర్వాత చెయ్యేరు నదిలో నీటి ప్రవాహమే కరువైంది. ఎప్పుడు ఈ సీజన్‌లోనే చెయ్యేరుకు వరద వస్తుంది. రబీ సీజన్‌లోనే రాజంపేట ప్రాంతంలో వర్షాలు కురవడం పరిపాటిగా జరుగుతోంది. బంగాళ ఖాతంలో అల్పపీడనం ప్రభావంతోనే రాజంపేట డివిజన్‌లో వర్షాలు కురుస్తుంటాయి. అక్టోబర్‌లో ప్రారంభం అయ్యే రబీ సీజన్‌కు గత 5రోజులుగా కురిసిన వర్షాలతో చెయ్యేరు నదిలో స్వల్పంగా నీటి ప్రవాహం కనిపించింది. అన్నమయ్య ప్రాజెక్టు ఎర్తు డ్యాం కొట్టుకుపోయిన ప్రాంతంలో 770క్యూసెక్కుల నీటి ప్రవాహం కనిపించినట్లు అధికారిక వర్గాలు లెక్కకట్టాయి. ఎర్త్ డ్యాం కొట్టుకుపోయిన ప్రాంతంలో చాలా కాలం తర్వాత వరద ప్రవాహం కన్పించడంతో ప్రాజెక్టు అధికారుల్లో కూడ సంతోషం వ్యక్తం అవుతోంది. కడప-చెన్నై ప్రధాన రహదారిలో చెయ్యేరు బ్రిడ్జి వద్ద జలకళతో పర్యాటకులు పోటెత్తారు. కార్తీక మాసం ముందు నదిలో నీటి ప్రవాహం కన్పించడంతో సర్వత్రా హర్షం వ్యక్తం అవుతుంది. ముఖ్యముగా అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయిన తర్వాత లోతట్టు ప్రాంత రైతులో ఆందోళన కన్పిస్తోంది. ప్రాజెక్టు ఉంటే ఒక బాధ లేకపోతే ఇంకో బాధ అన్నట్లు ఉంది. అయితే ప్రాజెక్టు ఎర్త్ డ్యాం కొట్టుకుపోవడంతో నదిలోకి వచ్చిన నీరంతా లోతట్టుకు చేరుతోంది. దీంతో భూగర్భ జలాలు సమస్య నది పరివాహక గ్రామాల్లో తీరనుంది. శనివారం రాత్రి నాటికి రాజంపేట మండలం సరిహద్దు వరకు చేరినట్లు సమాచారం. నదిలో నీటి ప్రవాహం ఉండటంతో లోతట్టు ప్రాంత రైతుల్లో సంతోషం వ్యక్తం అవుతుండగా ఆయకట్టు రైతుల్లో మాత్రం దిగులు కన్పిస్తోంది. ప్రాజెక్టు కోట్టుకుపోయి మూడేళ్ల కావస్తున్న అతీ గతి లేకపోవడంతో వరుసగా మూడేళ్ల ఆయకట్టుకు చుక్కనీరు లేకుండా పోయింది. దీనికి తోడు ప్రదాన కాలువ ప్రవాహం లేకపోవడంతో 8పంచాయతీల్లో రైతులు భూగర్భ జలాలు అడుగంటి తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. కాదంటే గత 5రోజులుగా కురిసిన వర్షంతో రైతులకు ఊరటనిచ్చింది. లక్షల రూపాయలు విలువ చేసే పంటలు, అరటి, బొప్పాయి పంటను సాగు చేసిన రైతులకు ఈ వర్షాలు ఉపశమనాన్ని ఇచ్చాయి. ఇంకా రెండు నెలలు వర్షాలు పడే అవకాశం ఉండటంతో వరుణిడి పైనే భూగర్భజలాల పరిస్థితి ఆధార పడి ఉంది. భూగర్భ జలాలు అడుగంటిపోతే వేల ఎకరాల్లో సాగు చేసిన వాణిజ్య పంటలకు ముప్పు తప్పనిసరి.



అన్నమయ్య ప్రాజెక్టు కొట్టుకుపోయిన చోట వరద ప్రవాహం

## రైతులు భూములను రీ సర్వే చేయించుకోవాలి



ప్రొద్దుటూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త:
కొత్తపల్లి పంచాయతీ పరిధిలోని ప్రతి రైతు వారి భూములను రీ సర్వే చేయించుకోవాలని రెవెన్యూ అధికారి సుదర్శన్ సూచించారు. శనివారం మండలంలోని కొత్తపల్లె పంచాయతీ సచివాలయంలో సర్వీరెడ్డిపల్లె రైతులకు గ్రామ సభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులు ప్రయోజనం కోసం కూటమి ప్రభుత్వం గ్రామ సభలు నిర్వహించి, భూముల రీ సర్వే చేయిస్తోందని, ప్రతి రైతు సద్వినియోగం చేసుకోవాలని వివరించారు. రైతుల సమస్యలను తమ దృష్టికి తీసుకొని వస్తే పరిష్కరిస్తామని అన్నారు. అనంతరం సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రా రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబుతో రాష్ట్రంలో అన్ని గ్రామ పంచాయతీలు అభివృద్ధి పథంలో నడుస్తున్నాయని అన్నారు. ఎమ్మెల్యే నంద్యాల వరదరాజుల రెడ్డి కొత్తపల్లె పంచాయతీని పూర్తి స్థాయిలో అభివృద్ధి పథంలో నడిపిస్తారన్నారు. మౌళిక సదుపాయాలను అభివృద్ధి పథకాలను ఎమ్మెల్యే వరదరాజుల రెడ్డి ద్వారా ప్రభుత్వానికి తెలియజేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో మండల సర్వేయర్ వెంకట లక్ష్మి, విష్ణువర్ధన్ రెడ్డి, అధికారులు, రైతులు పాల్గొన్నారు.

### కనువిందు చేస్తున్న పొగ మంచు ప్రయాణంలో

## జాగ్రత్తలు పాటించాలి

మైదుకూరు,అక్టోబర్ 19,ప్రభాతవార్త:
బంగాళాఖాతంలో వాయుగుండం వల్ల ఎడతెరిపి లేకుండా వరసుగా చినుకులు పడడంతో చల్లదనం వల్ల మైదుకూరు ఏరియా నందు సూర్యడు ఉదయించే సమయంలో పొగ మంచు కమ్ముకున్న దృశ్యాలు..కొంతమేర రోడ్డుపై రవాణా చేస్తున్నప్పుడు వింతగా ఉన్న పొగ మంచు అందాలు కనువిందు చేస్తున్న ప్రయాణం చేసేటప్పుడు కొన్ని జాగ్రత్తలు పాటించాలి.ప్రయాణంలో ఎదురుగా ఉన్న వాహనాలు కొంతమేర కనబడటం లేదు కాబట్టి తగు జాగ్రత్తలతో ప్రయాణం చేయాలని వాహనదారులు కోరారు.




## నలుగురు దొంగలు అరెస్టు

కడప క్రైం, అక్టోబరు 19, ప్రభాతవార్త:
కడప నగరంలో కాపర్ వైర్లు సిల్వర్ వైర్లు అపహరించే నలుగురు దొంగలను అరెస్టు చేసినట్లు రిమ్స్ ఎస్సై జయరాములు తెలిపారు. ఎస్సై వివరాల మేరకు కర్నూలు జిల్లాకు చెందిన వెంకటేష్, కడప నిరంజన్‌నగర్‌కు చెందిన ప్రవీణ్‌కుమార్, శ్రీనివాస్, ఖాజా హుసేన్‌లు విద్యుత్తు వైర్లకు సంబంధించి కాపర్ వైర్లు, సిల్వర్ వైర్లు దొంగలించి వాటిని ముద్దులుగా తయారు చేసి విక్రయించుకొని వచ్చిన డబ్బుతో సల్లాలకు పాల్పడుతున్నట్లు తెలిపారు. దొంగిలించిన కాపర్ సిల్వర్ వైర్లతో పారిపోతున్నట్లు సమాచారం వచ్చిందని కడప డీఎస్పీ వెంకటేశ్వర్లు ఆదేశాల మేరకు నలుగురిని రిమ్స్ రోడ్డు రైల్వేట్రాక్ వద్ద అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి వద్ద నుంచి 150 కేజీల కాపర్ వైర్, 50 కేజీల సిల్వర్ వైర్లు స్వాధీనం చేసుకొని రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

## చీటింగ్ కేసులో వ్యక్తి అరెస్ట్

కడప క్రైం, అక్టోబరు 19, ప్రభాతవార్త:
ప్రేమ, పెళ్లి పేరుతో యువతిని మోసం చేసిన కేసులో వ్యక్తిని అరెస్టు చేసినట్లు తాలూకా పోలీసులు తెలిపారు. వారి వివరాల మేరకు కడపకు చెందిన చిన్నబోయిన రాము కడప తాలూకా పరిధిలోకి చెందిన యువతిని పెళ్లి పేరుతో మోసం చేసినట్లు తెలిపారు. యువతి ఇచ్చిన ఫిర్యాదు మేరకు అతనిపై చీటింగ్ కేసు నమోదు చేసి శనివారం అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు. గతంలో రాముపై ఉద్యోగాల పేరుతో పలువురిని వమో సం చేయడంతో పాటు కడప వన్‌టౌన్, తాడిపత్రి, ప్రొద్దుటూరులలో కేసు నమోదైనట్లు తెలిపారు.

## మానవ అక్రమ రవాణా నిర్మూలించాలని ర్యాలీ

ప్రొద్దుటూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త:
ప్రొద్దుటూరు పట్టణంలో పలు స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో మానవ అక్రమ రవాణా నిర్మూలించాలని విజయ్‌కుమార్ సర్కిల్ నుండి శివాలయం సర్కిల్ వరకు ప్లకార్డులు పట్టుకొని నినాదాలు చేస్తూ శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ రాజా రమణి మాట్లాడుతూ సమాజంలో మహిళలే కాకుండా బాలికలు, పురుషులు కూడ అక్రమ రవాణా జరుగుతోందన్నారు. వాటిని అరికట్టడంలో పోలీస్ శాఖ అద్భుతంగా పనిచేస్తున్నదని తెలిపారు. మానవ అక్రమ రవాణాపై సమాచారం ఉంటే వాటి పరిధిలోని పోలీస్ స్టేషన్‌లో సమాచారం అందించాలన్నారు. ఆదరణ స్వచ్ఛంద సేవా అధ్యక్షుడు బైసాని సత్యనారాయణ మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా నిర్మూళన గురించి ప్రపంచవ్యాప్తంగా 120చోట్ల ఆస్ట్రేలియాలోని ఏ1 ఎన్జీవో సహకారంతో ప్రపంచవ్యాప్తంగా మానవ అక్రమ రవాణా నిర్మూళన కార్యక్రమాలు నిర్వహిస్తున్నారని, ప్రొద్దుటూరులోని పలు స్వచ్ఛంద సేవా సంస్థల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహించామన్నారు. ఈ కార్యక్రమ నిర్వాహణకు కడప జిల్లా ఎస్పీ, ప్రొద్దుటూరు డీఎస్పీ మరియు పోలీస్ సిబ్బంది సహకరించాలని కోరారు. వికసిత ఫౌండేషన్ అధ్యక్షురాలు శూలం లక్ష్మిదేవి మాట్లాడుతూ సమాజంలో ఎక్కువగా మహిళలే అక్రమ రవాణాకు గురి అవుతున్నారని అటువంటి వారికి ఒక మహిళగా ఎక్కడైనా పోరాటం చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రొద్దుటూరులోని మహిళా కానిస్టేబుళ్లు, స్నేహ సమితి అధ్యక్షుడు మధుసూధన్ రెడ్డి, కృపా ఫౌండేషన్ నిర్వాహకురాలు సంధ్య, ఎన్‌జీఓ ఉద్యోగులు, ఆటో డ్రైవర్లు పాల్గొన్నారు.



## శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్న డీపీవో రాజ్యలక్ష్మి

సిద్దవటం, అక్టోబరు 19, ప్రభాతవార్త:
సిద్దవటం గ్రామ పంచాయతీల పాలకులు ప్రజల అవసరాలను గుర్తించి గ్రామ ప్రణాళికను తయారు చేసుకోవాలని డీపీవో రాజ్యలక్ష్మి తెలిపారు. మండల కేంద్రమైన సిద్దవటంలోని ఎంపీడీవో కార్యాలయ సభాభవనంలో శనివారం జరిగిన ఉపసర్పంచ్, వార్డు సభ్యుల శిక్షణ కార్యక్రమాన్ని డీపీవో ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సొంత ఆదాయ వనరులపై దృష్టి ఉంచి గ్రామ పంచాయతీలను అభివృద్ధి చేసుకోవాలన్నారు. కేంద్ర, రాష్ట్ర బడ్జెటట్లను ప్రతి ఒక్కరూ చూస్తుంటారని కానీ గ్రామ పంచాయతీ బడ్జెట్ ఎవరూ తెలుసుకోరన్నారు. ఈ బడ్జెట్‌తో పంచాయతీలోని వీధి దీపాలు, సీసీ రోడ్లు, తాగునీరు, పారిశుధ్యం, హరిత రాబయారుల జీతాలు ఇవన్నీ చేసుకోవచ్చన్నారు. గ్రామ పంచాయతీకి అసలైన అవసరాలు ఏవో గుర్తించి మంచి గ్రామ పంచాయతీగా తీర్చిద్దుకోవాలని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఫనిరాజకుమారి, ఈవోపీఆర్డీ మెహతాబ్ యాస్మిన్, గ్రామ కార్యదర్శులు, ఉపసర్పంచ్‌లు, వార్డు సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



### తుపాను వల్ల పంటలు నష్టపోయిన రైతులకు

## ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలి

రాయచోటి, అక్టోబరు 19, ప్రభాతవార్త:
అన్నమయ్య జిల్లా రైతు సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి రంగారెడ్డి ప్రభుత్వానికి తెలియజేస్తూ రంగారెడ్డి మాట్లాడుతూ తుపాను వర్షం కారణంగా అన్నమయ్య జిల్లాలో ఆరు నియోజకవర్గాల్లో పంటలు బొప్పాయి, తమలపాకు, అరటి, తదితర పంటలను నష్టపోయిన రైతులకు ప్రభుత్వం నష్టపరిహారం అందించాలని ఆయన డిమాండ్ చేశారు. గతంలో రైతులు బ్యాంకుల్లో రుణాలు తీసుకొని పంటల పండించాలని ఆశతో బోర్లు వేసి నీళ్ల పడక పంటలు పండించలేని పరిస్థితుల్లో ఆత్మహత్యలే శరణ్యమని ఉన్న రైతులను వెంటనే కేంద్ర ప్రభుత్వం కానీ, రాష్ట్ర ప్రభుత్వం కానీ రుణమాఫీ, చేసి రైతులను ఆదుకోవాలని కోరుకుంటున్నామన్నారు. లేనిపక్షంలో రైతు సంఘం ఆధ్వర్యంలో ఉద్యమాలకు సిద్ధమవుతామని ప్రభుత్వాలను హెచ్చరిస్తున్నామన్నారు.

### మున్సిపల్ ఉపాధ్యాయుల

## సమస్యలను పరిష్కరించాలి : యూటీఎఫ్

రాయచోటి, అక్టోబరు 19, ప్రభాతవార్త:
మున్సిపల్ పాఠశాలల్లో సబ్జెక్టు టీచర్ల కొరత ఎక్కువగా ఉందని అర్హులైన వారికి ప్రమోషన్లు కల్పించి సబ్జెక్టు టీచర్ల కొరతను తీర్చాలని యూటీఎఫ్, అన్నమయ్య జిల్లా అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు హరిప్రసాద్, జాబీర్‌లు డిమాండ్ చేశారు. యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ ఇచ్చిన దశలవారీ ఆందోళన పోరాట కార్యక్రమంలో భాగంగా శనివారం అన్నమయ్య జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయంలో ననిరసన చేపట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అన్ని మేనేజ్‌మెంట్లలో పండింట్ పీఈటీ పోస్టులు అప్‌గ్రేడ్ అయ్యాయని కానీ మున్సిపల్ పాఠశాలలో కాలేదని వారు తెలిపారు. అర్హులైన వారికి ప్రమోషన్లు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. ఈనెల 24న డైరెక్టర్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్ కార్యాలయం ముందు ధర్నా నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గౌరవాధ్యక్షులు సుధాకర్ నాయుడు, జిల్లా సహాధ్యక్షులు శివారెడ్డి, హేమలత, జిల్లా కోశాధికారి చంద్రశేఖర్, జిల్లా కార్యదర్శి వెంకట సుబ్బయ్య, భాస్కర్‌రెడ్డి, ఆదినారాయణ, వెంకటరమణ, దావుద్దీన్, ఏపీఎంఎస్‌టీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ చంద్రశేఖర్, కిఫాయత్, నరసింహారెడ్డి, శశిభూషణ్ తదితరులు పాల్గొన్నారు.

## పేదలు, వృద్దులకు దుప్పట్లు పంపిణీ



దుప్పట్లు పంపిణీ చేస్తున్న దృశ్యం

**మదనపల్లె, అక్టోబర్ 19 ప్రభాతవార్త :**
మదనపల్లె ఆర్టీసి బస్టాండులో నిద్రిస్తున్న పేదలు, వయోవృద్దులు, యాచకులకు లయన్స్ అభయ ఆధ్వర్యంలో శనివారం దుప్పట్లు పంపిణీ చేశారు. లయన్స్ అభయ మదనపల్లె అధ్యక్షులు లయన్ కె.సుధాకర్‌రెడ్డి, డాక్టర్ దేశాయ్ జయదేవరెడ్డిలు దుప్పట్లును పంపిణీ చేశారు. సేవా కార్యక్రమంలో భాగంగా అభయా లయన్స్ క్లబ్ నిర్వాహకులు పేదలు, వృద్దులు, యాచకులు శ్రేయస్సు కోసం పనిచేస్తొందని అధ్యక్షులు సుధాకర్‌రెడ్డి తెలిపారు. ప్రస్తుతం వర్షాలు పడుతున్న కారణంగా పేదలకు, దుప్పట్లు అందజేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో లయన్స్ అభయ సభ్యులు దండు శేఖర్‌రెడ్డి, శివకుమార్‌రెడ్డి, గిరిధర్‌రెడ్డి, సుధాకర్‌రెడ్డి, పోలీస్ హెడ్‌కానిస్టేబుల్ రామ్మూర్తి, కె.ప్రభాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## నేడు ఎమ్మెల్యేచే సిసిరోడ్డుకు భూమిపూజ



**మదనపల్లె, అక్టోబర్ 19 ప్రభాతవార్త :**
మండలంలోని ఉదయం పదిగంటలకు వెంగంవారిపల్లె పంచాయితీలో మూడు సిసిరోడ్డు పనులకు ఉదయం 11గంటలకు సామకోటివారిపల్లె పంచాయితీలో రెండు పనులకు, 12 గంటలకు అగ్రహారం పంచాయితీలో రెండు పనులకు, కొండయ్యగారిపల్లెలో 12.30గంటలకు ఐదుపనులకు, 1.30గంటలకు ముష్టూరు పంచాయితీలో రెండు పనులు, రాచవేటివారిపల్లె పంచాయితీలో ఐదుపనులకు, సాయంత్రం రెడ్డివారిపల్లె పంచాయితీల నాలుగు పనులకు, సాయంత్రం 5గంటలకు బండ్లపై పంచాయితీలో 3పనులకు, తవళం పంచాయితీలో మూడు పనులకు భూమిపూ ఎమ్మెల్యేచే చేయనున్నట్లు ఎంపిడిఓ పరమేశ్వర్‌రావు తెలిపారు. సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిదులు, టిడిపి నాయకులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కోరారు.

## విద్యార్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలి : ఏడిజే



స్టోర్ రూమును పరిశీలిస్తున్న న్యాయమూర్తి అబ్రహం

**మదనపల్లెక్రైం, అక్టోబర్ 19 ప్రభాతవార్త :**
విద్యార్థులకు మౌలిక సదుపాయాలు, పౌష్టికాహారం అందించాల్సిన బాధ్యత హాస్టల్ వార్డెన్, ప్రిన్సిపాల్‌పై ఉందని మదనపల్లె రెండవ ఏడిజే కోర్టు న్యాయమూర్తి, మండల న్యాయసేవ అధికార సంస్థ అధ్యక్షులు బి.అబ్రహం ఆదేశించారు. మదనపల్లె చంద్రాకాలనీలో ఉన్న బాలికల గురుకుల పాఠశాలను న్యాయమూర్తి బి.అబ్రహీం ఆకస్మికంగా తనిఖీ చేశారు. స్కూల్‌లో విద్యార్థినులకు అందుతున్న మౌలిక సదుపాయాలు, భోజనం, హాస్టల్ భవనం పరిసరాల పరిశుభ్రత తదితర అంశాలను పనరిశీలించారు. అనంతరం స్కూల్‌లో విద్యార్థినిలకు అందుతున్న సౌకర్యాలపై నేరుగా విద్యార్థినులతో మాట్లాడి అక్కడి సమస్యలను అడిగి తెలుసుకొన్నారు. రాత్రివేళల్లో దుప్పట్లు సక్రమంగా ఇస్తున్నారా లేదా అని అడిగారు పోలీసులు హాస్టల్‌వైపు నైట్ బీట్ తిరిగేలా చూడాలని ఆదేశించారు. ఏడిజె వెంట కోర్టు సిబ్బంది, గురుకుల పాఠశాల సిబ్బంది విద్యార్థినిలు పాల్గొన్నారు.

## గ్రామాల అభివృద్ధికి కృషి



**వేంపల్లె, అక్టోబరు 19, ప్రభాతవార్త ః**
గ్రామాల అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం ప్రత్యేక కృషి చేస్తోందని టీడీపీ మండల కన్వీనరు రామమునిరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని అలిరెడ్డిపల్లె గ్రామంలో సీసీ రోడ్లు పనులు ప్రారంభానికి భూమిపూజ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గ్రామాల్లో సీసీ రోడ్లు ఏర్పాటుకు పల్లె పండుగ కార్యక్రమానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందన్నారు. గత వైకాపా ప్రభుత్వ పాలనలో గ్రామాలు అభివృద్ధికి నోచుకోలేదన్నారు. గతంలో గొప్పలు చెప్పుకోవడమే తప్ప చేసిందేమీ లేదన్నారు. సీఎం చంద్రబాబు గ్రామాలపై ప్రత్యేక దృష్టి సారించి, అభివృద్ధి కోసం కృషి చేస్తున్నారన్నారు. అలాగే టీడీపీ ఇన్‌ఛార్జి బీటెక్ రవి వేంపల్లె మండల అభివృద్ధికి ప్రత్యేక చొరవ చూపుతున్నట్లు తెలిపారు. ప్రజల సంక్షేమం, గ్రామాల అభివృద్ధ్యే కూటమి ప్రభుత్వ లక్ష్యంగా పాలన కొనసాగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో వీరభద్ర, బాలకృష్ణారెడ్డి, వేమాకుమార్, దక్కా రమేష్, మడకా శ్రీను, జబీబుల్లా, సయ్యద్‌పీరా, తదితరులు పాల్గొన్నారు.

## బాబు బాటలో పయనిస్తా

**రైల్వేకోడూరు,అక్టోబర్ 19,ప్రభాతవార్త:**
రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బాటలో పయనిస్తానని ఆయన స్ఫూర్తితో రైల్వేకోడూరు నియోజకవర్గాన్ని అభివృద్ధిని సాధిస్తానని రైల్వేకోడూరు టిడిపి ఇన్చార్జ్ ముక్కా రూపానంద రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలచ్చిన స్ఫూర్తితో నియోజకవర్గాన్ని విజయవంతంగా నడిపిస్తానన్నారు. ముఖ్యంగా పల్లె పండుగ ద్వారా ఐదు మండలలాలో అభివృద్ధిని చేపట్టామని గ్రామీణ ప్రాంతాలను దృష్టిలో ఉంచుకొని ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచి అవసరమైన పల్లె బాటలో సిసి రోడ్లను కోట్లాది రూపాయలను వెచ్చించి వేస్తున్నామన్నారు. రైల్వేకోడూరు నియోజకవర్గంలోని పుల్లంపేట పెనగలూరు ఓబులవారిపల్లె చిట్వేలి కోడూరు ప్రాంతాలలో పల్లె పండుగ విజయవంతం అయిందని ఆయన అన్నారు. ఎక్కడికి వెళ్లినా ప్రజలు చూపిస్తున్న ఆదరణ బరువు రానిదని వారికి అన్ని వేళలా అందుబాటులో ఉంటూ ప్రజాసేవకే తన జీవితాన్ని అంకితం చేస్తానని అన్నారు. ఐదు మండలాలలో దళిత బడుగు బలహీన వర్గాల మైనార్టీల శ్రేయస్సు కోసం నిరంతరం శ్రమిస్తానని అన్నారు. వర్షా కాలాన్ని దృష్టిలో ఉంచుకొని మునక ప్రాంతాలలో ఉన్న ప్రజలను అప్రమత్తం చేసి వారికి పునరావాస కేంద్రాలలో ఏర్పాట్లు చేశామని అన్నారు.ముఖ్యంగా అధికారులు చొరవతో నరపజలకు అందుబాటులో ఉండి వారి అవసరతలను పూర్తి చేసి మంచి ప్రభుత్వానికి చేయూతనివ్వాలని అన్నారు.ముక్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఆశయాలను పూర్తిగా తీసుకొని ప్రతి మండలాన్ని అభివృద్ధి చేసి ప్రజల చేత మన్నలను పొందేటందుకు నిరంతరం అంకితభావంతో పనిచేస్తానని ముక్కా రూపానందరెడ్డి అన్నారు.

## కానగూడూరులో రీ సర్వే గ్రామసభ

**దువ్వూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**
మండలంలోని కానగూడూరు గ్రామంలో శనివారం రీ సర్వే గ్రామ సభలు నిర్వహించినట్లు తహసీల్దార్ ఇక్బాల్ బాష తెలిపారు. ఈ గ్రామసభలో గతంలో సర్వే నిర్వహించినప్పుడు విస్తీర్ణం ఏమైనా తగ్గిందా లేక ఏమైనా సమస్యలు ఉన్నాయా అనే విశయాలపై రైతుల నుంచి ఫిర్యాదులు తీసుకున్నామన్నారు. వీటిపైనే వీఆర్వో, ఆర్ఐ రీసర్వే డిప్యూటి తహీసల్దార్ విచారణ జరిపి సరిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రీ సర్వే డిప్యూటి తహసీల్దార్ కరీముల్లా, ఆర్ఐ జాన్సన్, సర్వేయర్ పద్మావతి పాల్గొన్నారు.

## మధ్యాహ్న భోజనాన్ని పరిశీలన

**కడప లీగల్, అక్టోబరు 19, ప్రభాతవార్త:**
కడప నగరంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో అమలు చేస్తున్న మధ్యాహ్న భోజనాన్ని శనివారం జిల్లా న్యాయ సేవాధికార సంస్థ సెక్రటరీ కం సీనియర్ సివిల్ జడ్జ్ జిల్లా ప్రధాన న్యాయమూర్తి శ్రీమతి జి.శ్రీదేవి సూచనల మేరకు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన పిల్లలకు అందుతున్న భోజన మెనూ వివరాలను అడిగి తెలుసుకున్నారు. వంట గది, డైనింగ్ హాలును, స్టోర్ రూం తదితర వాటిని పరిశీలించి తగు సూచనలు చేశారు. లీగల్ సర్వీసెస్ హెల్ప్ లైన్ నెంబర్ 15100 గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో కడప మండల ఎడ్యుకేషనల్ ఆఫీసర్, హెడ్మాస్టర్లు, వంట సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్వర్ణోత్సవ సభను జయప్రదం చేయండి



**కడప ఎడ్యుకేషన్, అక్టోబరు 19, ప్రభాతవార్త:**
అక్టోబరు 24న హైదరాబాదు ఉస్మానియా యూనివర్శిటీలోని ఠాగూర్ ఆడిటోరియంలో విజయవాడలో నవంబరు 5న ఎంబీవీకే భవన్ జరుగు పీడీఎస్‌యూ 50 వసంతాల స్వర్ణోత్సవ సభ, విద్యార్థి లోకం అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ప్రగతిశీల రపజాస్వామ్య విద్యార్థి సంఘం (పీడీఎస్‌యూ) ఆధ్వర్యంలో శనివారం 50 వసంతాల స్వర్ణోత్సవ సభల వాల్ పోస్టర్లను కడప నగరంలో పద్మశ్రీ ఒకేషనల్ జూనియర్ కళాశాల పీడీఎస్‌యూ ఆధ్వర్యంలో ముఖ్య అతిథిగా ప్రైవేటు విద్యా సంస్థల రాష్ట్ర నాయకుడు ఎస్‌కే వలీ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పీడీఎస్‌యూ జిల్లా కార్యదర్శి జి.శ్రీనాథ్ యాదవ్ మాట్లాడుతూ గత 50 ఏళ్ల నుంచి విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం, విద్యార్థుల హక్కుల శాస్త్రీయ విద్య, సమసమాజ స్థాపన ధ్యేయంగా పీడీఎస్‌యూ ఉద్యమిస్తుందన్నారు. కార్యక్రమంలో పద్మశ్రీఒకేషనల్ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మాధవి, పీడీఎస్‌యూ నగర నాయకులు మనోజ్, గణేష్, వెంకటరమణ, అరుణ్, మనోహర్, భాస్కర్‌రెడ్డి, అలీబాషా, సుల్తాన్, రాణి, అమరావతి, శ్రీలక్ష్మి, మహాలక్ష్మి, సత్య పాల్గొన్నారు.

### గనుల శాఖ మంత్రితో సమావేశమైన ముక్కా రూపానందరెడ్డి



**ఓబులవారిపల్లె, అక్టోబరు 19, ప్రభాతవార్త:**
ఏపీ గనుల శాఖామంత్రి కొల్లు రవీంద్రతో రైల్వేకోడూరు టీడీపీ ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి సమావేశమై రైల్వేకోడూరు నియోజకవర్గ అభివృద్ధి గురించి ఏపీ ఎండీసీలో కీలక పదవులు మిల్లుల యజమానుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. అలాగే చిరు వ్యాపారులకు యజమానులకు ముగ్గురాయి సరఫరా చేయాలని అన్ని విధాలా మంగంపేట కార్మికుల సమస్యలు పరిష్కరించి వారికి సహాయ సహకారాలు అందించాలని కోరారు. అలాగే మిల్లుల యజమానులు పడుతున్న ఇబ్బందులను ఎటువంటి ఆధారం లేక కొంత కాలంగా ఫాలో రేసింగ్ మిల్లులు కూడా మూతపడ్డాయన్నారు. యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించి రైల్వేకోడూరు నియోజకవర్గం అభివృద్ధిలో పథంలో నడిపించేందుకు తమ వంతు సహకారం అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## సంపూర్ణ గ్రామీణాభివృద్ధి లక్ష్యం

**ఓబులవారిపల్లె, అక్టోబరు 19, ప్రభాతవార్త:**
పల్లె పండగ కార్యక్రమంలో భాగంగా ఓబులవారిపల్లె మండలం రాళ్లచెరువు పల్లి, కొర్లకుంట, చలపంపాలెం మరియు పుల్లంపేట మండలం బావికాడపల్లి పంచాయతీ రామాపురం గ్రామాల్లో రూ.90లక్షల వ్యయంతో సిమెంటు రోడ్ల పనులకు భూమి పూజను రైల్వేకోడూరు నియోజకవర్గ టీడీపీ ఇన్‌ఛార్జి ముక్కా రూపానందరెడ్డి తనయుడు ముక్కా సాయివికాస్‌రెడ్డి, ఎమ్మెల్యే అరవ శ్రీధర్‌లు చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖాధికారులు, ఎన్డీఏ కూటమి నాయకులు, మహిళా కార్యకర్తలు, అభిమానులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## యువత మాదక ద్రవ్యాల పట్ల అప్రమత్తంగా ఉండాలి



**మైదుకూరు,అక్టోబర్ 19,ప్రభాతవార్త:**
ప్రభుత్వ డిగ్రీ కళాశాల మైదుకూరు ప్రిన్సిపల్ డాక్టర్ పి.సి నారాయణ రెడ్డి, అధ్యక్షతన కళాశాలలో విద్యార్థులకు మరియు అధ్యాపకులకు మాదకద్రవ్యాల పట్ల అవగాహన కార్యక్రమాన్ని నెహ్రూ యువ కేంద్ర మరియు వీర బ్రహ్మేంద్ర స్వామి ఆశ్రమ ట్రస్ట్ నిపుణులు మాలకొండయ్య,అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ పి.సి నారాయణ రెడ్డి,మాట్లాడుతూ యువత దేశానికి వెన్నుముక అలాంటి యువత మాదకద్రవ్యాల పట్ల అవగాహన కలిగి ఉండటం చాలా అవసరం అన్నారు.ముఖ్యంగా గంజాయి పొగాకు,గుట్కా పాన్ లాంటి మాదకద్రవ్యాల పట్ల అవగాహన కలిగి తమ కుటుంబాన్ని తమ గ్రామాన్ని మాదక ద్రవ్యాల పట్ల అవగాహన కల్పించాలని పిలుపునిచ్చారు. ఆర్గనైజర్ వీరబ్రహ్మేంద్ర స్వామి ఆశ్రమ ట్రస్ట్ నిపుణులు మాలకొండయ్య, ప్రసంగిస్తూ మాదకద్రవ్యాల వాడటం వలన యువతకు కలిగే నష్టాలను వివరించారు. మాదకద్రవ్యాల వాడకం పంపిణీ మరి అమ్ముట చట్ట విరుద్ధ కార్యకలాపాలకు సంబంధించిన సమస్యలు అరెస్టులు కేసులు మరియు జైలుకు పోవడం లాంటి అనర్థాలు కలుగాతాయి అని తద్వారా ఆర్థిక సమస్యలు అప్పుల్లో పడటం మరియు దొంగతనం లాంటి నేర కార్యక్రమాలకు ప్రేరణ కలిగిస్తాయని, మాదకద్రవ్యాలు మానసిక రుగ్మతలు ఆత్మహత్య ఆలోచనలు మరియు తీవ్రమైన డిప్రెషన్ లాంటి సమస్యలకు దారి తీస్తుంది కనుక విద్యార్థులు యువత పెడదారిని పడకుండా తగిన సంపూర్ణ అవగాహన కలిగి ఉండాలని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ పి.వి కృష్ణారెడ్డి మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల పట్ల జాగరుకులూ ఉండటమే కాక తమ తోటి విద్యార్థులను,గ్రామ ప్రజలు మాదక ద్రవ్యాల పట్ల పెంపొందించాలని, వారిని కాపాడాలని కోరారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ పి సుభాన్ సాహెబ్,ఆర్ఆర్సి కోఆర్డినేటర్ అయ్యవారి రెడ్డి,జంతువులు డాక్టర్ నరసింహురావు, గణిత శాస్త్ర అధ్యాపకులు డాక్టర్ నవనీశ్వర్ రెడ్డి తదితర అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది మరియు విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

### హాస్టళ్లు, వృద్ధాశ్రమాన్ని తనిఖీ చేసిన సీనియర్ సివిల్ జడ్జి



**బ్రహ్మంగారిమఠం , అక్టోబర్ 19 ప్రభాతవార్త:**
మండల కేంద్రమైన బ్రహ్మంగారిమఠంలోని బాలికల హాస్టళ్లను మరియు ముడుమాల గ్రామ పంచాయతీలోని బాలమ్మ వృద్ధాశ్రమాన్ని బద్వేలు సీనియర్ సివిల్ జడ్జి వై.జే.పద్మశ్రీ, అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి గాయత్రి శనివారం ఆకస్మికంగా తినఖీ చేశారు. ఈ మేరకు హైకోర్టు ఆదేశాల మేరకు జిల్లా కోర్టు మండల న్యాయ సేవ అధికార సంస్థ ఆధ్వర్యంలో ఈ తనిఖీ నిర్వహించారు. వృద్ధాశ్రమం తనిఖీలో భాగంగా పరిసరాలను, బోజనశాలను, మరుగుదొడ్లను భవనం కట్టడాలను పరిశీలించి యాజమాన్యానికి తగు సలహాలు, సూచనలు ఇచ్చారు. అనంతరం బాల, బాలికల వసతిగృహాలను పరిశీలించి హాస్టల్ వెల్ఫేర్ అధికారులకు సలహాలు, సూచనలు ఇచ్చారు. విద్యార్థులకు సక్రమంగా విద్యాబుద్ధులు జాగ్రత్తలు వహించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో న్యాయ సేవ అధికార సంస్థ కమిటి వారు, వార్డన్లు మునెయ్య, నరసింహారెడ్డి, విజయమ్మ, వేంకటేశ్వరమ్మ, బి.మఠం పోలీసులు పాల్గొన్నారు.

## ఆర్డీవోను కలిసిన మున్సిపల్ చైర్మన్



**బద్వేలు అర్బన్, అక్టోబర్ 19 (ప్రభాతవార్త):**
ఇటీవల ఆర్డీవోగా బాధ్యతలు చేపట్టిన చంద్రమోహన్‌ను శనివారం మున్సిపల్‌చైర్మన్ రాజగోపాల్‌రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ మున్సిపాలిటీ పరిధిలోని ప్రజలకు మెరుగైన సేవలందించాలని, ప్రభుత్వ స్థలాలు ఆక్రమించిన వారిపై చర్యలు చేపట్టాలని కోరారు. తక్షణమే ప్రజా సమస్యలపై ప్రత్యేక దృష్టిసారించాలని కోరారు.

## కూటమి ప్రభుత్వంతో గ్రామ సీమలు అభివృద్ధి



**దువ్వూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**
ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలోని కూటమి ప్రభుత్వంలో గ్రామ సీమలు అభివృద్ధి చెందుతున్నాయని ఎంపీడీఓ రామకృష్ణ అన్నారు. శనివారం మండల పరిధిలోని బుక్కాయి పల్లె, మాసన పల్లె, యర్రబల్లె, దువ్వూరు గ్రామ పంచాయతీల్లో పల్లె పండుగ కార్యక్రమాలను నిర్వహించారు. ఈ నాలుగు గ్రామాలలో సుమారు 35లక్షలతో సీసీ రోడ్లు, డ్రైనేజి వంటి నిర్మాణాలు చేపడుతు న్నామని తెలిపారు. పంచాయతీ రాజ్ శాఖ మంత్రి పవన్‌కళ్యాణ్ ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీల అభివృద్ధికి కృషి చేస్తున్నారని అందులో భాగంగానే పల్లె పండుగ కార్యక్రమంలో అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్నట్లు తెలిపారు. దువ్వూరు మండలంలోని 23గ్రామ పంచాయతీల్లో సుమారు 2కోట్ల 50లక్షల రూపాయలతో సీసీ రోడ్లు, డ్రైనేజీలు, కల్వర్టులు నిర్మిస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో బుక్కాయపల్లె ఎంపీటీసీ సిద్ధారెడ్డి, సుబ్బారెడ్డి, దువ్వూరు సర్పంచ్ చంద్రాయుడు, పంచాయతీ కార్యదర్శులు, ఏఈ సుబ్రమణ్యం, ఏపీఓ వసంతకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారం కొరకు చొరవ తీసుకోండి



**యర్రగుంట్ల, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**
ఏపి జెన్‌కోలో పనిచేస్తున్న కాంట్రాక్ట్ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో యాజమాన్య నిర్లక్ష్య వైఖరికి నిరసన రెండు రోజుల పాటు నల్ల బ్యాడ్జీలను ధరించి నిరసన తెలిపిన అనంతరం ఏపి ఎలక్ట్రిసిటి వర్కర్స్ యూనియన్ నాయకత్వం ఆర్టీపీపీ చీఫ్ ఇంజనీర్ గౌరిపతిని కలిసి వినతిపత్రం ఇచ్చింది. ఈ సంధర్భంగా ఏపీ ఎలక్ట్రిసిటి వర్కర్స్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు వెన్నపూస సుబ్బిరెడ్డి, యూనియన్ ప్రాంతీయ నాయకులు జి.చంద్రశేఖర్, వి.గంగయ్య, డి.పుల్లారెడ్డిలు మాట్లాడుతూ కార్మికుల సమస్యల పరిష్కారం విశయంలో ఏపీజెన్ కో యాజమాన్యం తీవ్రమై నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుండటంతో రెండు రోజుల పాటు నల్ల బ్యాడ్జీలతో విధులకు హాజరై నిరసన తెలియజేశామని ఇప్పటికైనా యాజమాన్యం కార్మికుల న్యాయమైన డిమాండ్స్ పరిష్కరించని పక్షంలో మరిన్ని నిరసన కార్యక్రమాలు చేపడతామని అన్నారు. కార్మికులలో ఉన్న ఆవేదనను అసంతృప్తిని తెలియజెప్పటానికే నిరసన చెప్పాల్సి వస్తున్నదని అన్నారు. పెర్మనెంట్ ఉద్యోగులు చేస్తున్న కాంట్రాక్ట్ కార్మికులు చేస్తుంటే పర్మినెంట్ ఉద్యోగులతో సమానంగా జీత భత్యాలు ఇవ్వాల్సిందేని సుప్రీం కోర్టు చెప్పినప్పటికి విద్యుత్ సంస్థల్లో అది అమలు కావడం లేదన్నారు. కాంట్రాక్టు కార్మికులకు గడిచిన ఐదేళ్లతో ఉన్న సౌకర్యాలను సైతము తొలగించారని అన్నారు. వి.డి.ఏను మొదట తీసివేశారని తాజాగా సర్వీస్ ఇన్సెంటివ్ కూడ తొలగించారని ఆవేదనను వ్యక్తం చేశారు. విద్యుత్ సంస్థల్లో పర్మినెంట్ చేస్తామని గత ప్రభుత్వం హామి ఇచ్చి నిలుపుకోలేదని అన్నారు. అలాగే కాంట్రాక్టు కార్మికులకు 2022 ఏప్రిల్ నుండి వేతనాలు పెంపుదల చేయాల్సి ఉండగా 2023 ఆగస్టు నుండి వేతనాలు పెంచారని 16మాసాల పిఆర్‌సి అరియర్స్ కూడ చెల్లించాలని కోరుతున్నామన్నారు. అలాగే గ్రేడ్ చేంజ్ చేయాలని, సర్వీస్ ఇన్సెంటివ్‌ను పునరుద్ధరించాలని కోరారు. చీఫ్ ఇంజనీర్‌ను కలిసిన వారిలో ఏపీ పవర్ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు సి.ఓ హరి ఓబుళ రెడ్డి, యస్.జి శేఖర్, వెంకటరమణ, రాజు, సుధాకర్‌లు ఉన్నారు.

## శాశ్వత పరిష్కారం చూపించండి సారు..



**యర్రగుంట్ల, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**
యర్రగుంట్ల పట్టణ పరిధిలోని రెండవ వార్డు వినాయక నగర్‌లో తాగునీటి పైప్ లైన్ పగిలిపోయి గత రెండు సంవత్సరాల నుండి వినాయక నగర్ ప్రజలకు చాలా ఇబ్బందులకు గురి అవుతూ గత రెండు సంవత్సరాలుగా పైప్‌లైనుకు సంబంధించి అధికారులను ప్రజలు ఎంత వేడుకున్నా పట్టించుకోలేని పరిస్థితి. ప్రజలు శనివారం నగర పంచాయతీ వైస్ చైర్మెన్ చంద్రకళ మరియు వైఎస్ఆర్‌సిపీ ఎస్సీ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వర్రా దేవిడ్‌లకు మంచినీటి సమస్యను వారి దృష్టికి తీసుకుపోగా వారు వెంటనే స్పందించి ప్రస్తుతం తాగడానికి వినాయక ప్రజలకు నీళ్లు కావాలని మున్సిపల్ కమీషనర్ శేష ఫణికి ఫోన్ ద్వారా తెలుపగా మున్సిపల్ కమీషనర్ వెంటనే స్పందించి స్థానిక ప్రజలకు చాలా వరకు నీళ్ల ట్యాంకర్లను పంపించారు. డేవిడ్ స్థానిక ప్రజలకు దగ్గర ఉండి నీళ్ల సౌకర్యం కల్పించారు. అదేవిధంగా దెబ్బతిన్న పైప్‌లైన్‌ను వీలైనంత త్వరగా పరిశీలించి పైపులైన్ బాగు చేసి వీధి కొళాయిల ద్వారా నీటి సౌకర్యం అందిస్తామని కమీషనర్, వైస్‌చైర్మెన్ స్థానిక ప్రజలకు తెలిపారు. నీటి సమస్యనే కాక ఇంకా స్థానిక సమస్యలు ఏవైనా ఉన్నా ప్రజలు తమ దృష్టికి తేవాలని ఆ సమస్యలపై సంబంధిత అధికారులతో మాటాల్డఇ సమస్య పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.

## గ్రామ సచివాలయాన్ని ఆకస్మిక తనిఖీ



**సిద్దవటం, అక్టోబరు 19, ప్రభాతవార్త:**
సిద్దవటం మండలం టక్కోలి గ్రామ సచివాలయాన్ని జిల్లా పంచాయతీ అధికారి రాజ్యలక్ష్మీ ఆకస్మిక తనిఖీ చేసి రికార్డు పరిశీలించారు. ఈ సందర్భంగా డీపీవో మాట్లాడుతూ గ్రామ సచివాలయ సిబ్బంది సమయపాలన దిశగా విధులకు హాజరుకావాలని విధుల నిర్లక్ష్యంలో అలసత్వం చేస్తే చర్యలు తప్పవని ఆమె సూచించారు. నిర్లక్ష్యంలో అలసత్వం చేస్తే చర్యలు తప్పవని ఆమె సూచించారు. పంచాయతీలో అపరిశుభ్రత ప్రాంతాలను గుర్తించి యుద్ధ ప్రాథమిక దిశగా పనులఉ చేపట్టాలని తుపాను ప్రభావం కారణంగా వర్షపు నీరు నిల్వ ఉన్నచోట బ్లీచింగ్ పిచికారి చేయాలని విద్యుత్తు దీపాల సమస్య లేకుండా చూడాలని సిబ్బందికి సూచించారు. ఇంటి పన్నులు సకాలంలో గ్రామ ప్రజలు చెల్లించే విధంగా చూడాలని చెత్త సంపద తయారీ కేంద్రం వద్ద మొక్కలు నాటాలని ఆమె తెలిపారు. తెదేపా పార్లమెంటు కార్యదర్శి నాగ మునిరెడ్డి ఘనంగా ఆమెను సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీ అభివృద్ధికి అన్ని విధాలా డీపీవో సహకరించాలని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సెక్రటరీ శివయ్య, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

### కన్నుల పండవుగా లక్ష్మీనరసింహ స్వామికి ప్రత్యేక పూజలు

**గోపవరం, అక్టోబర్ 19 (ప్రభాతవార్త):**
మండలంలోని వల్లెరవారిపల్లె వెలసిన స్వయంభు లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో ఆశ్వీయుజ మాసం మూడవ శనివారం సందర్భంగా లక్ష్మీనరసింహస్వామికి ఆలయపూజారి పెంచలయ్య స్వామి ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారిని దర్శించుకునేందుకు వేకువ జామునుంచే భక్తులు వచ్చారు. భక్తులు మాట్లాడుతూ స్వామి వారిని దర్శించుకున్న పాడిపంటలు, అలాగే అనుకున్న ఫలితాలు వస్తున్నాయని పలువురు భక్తులు పేర్కొన్నారు. అనంరతం స్వామివారికి విశేష పూజలు నిర్వహించారు. అలాగే అన్నదాన కార్యక్రమానికి గోపవరం గ్రామానికి చెందిన మణికెల ఎల్లమ్మ కుమారుడు వంశీకృష్ణ, సతీమణి లక్ష్మీదేవిలు సహకరించారు. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

### మానవత్వం చాటుకున్న మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్



**ప్రొద్దుటూరు అర్బన్, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**
స్థానిక గవర్నమెంట్ హాస్పిటల్ మార్చురీ నందు పులిచెర్ల సుజాత(36) అనే మహిళ ప్రమాదవశాత్తు రైలు ప్రమాదంలో మరణించగా అంతిమ సంస్కరణలు చేయడానికి బంధువులు ఎవరు ముందుకు రాకపోవడంతో మే ఐ హెల్ప్ యూ ఫౌండేషన్ చైర్మెన్ మోరె లక్ష్మణ్ రావుని సంప్రదించగా వారు వెంటనే స్పందంచి శనివారం హిందూ స్మశాన వాటికలో హిందూ సంప్రదాయం ప్రకారంగా అంతిమ సంస్కరణలు నిర్వహించారు ఇటువంటి గొప్ప కార్యక్రమానికి చేయూత అందించిన ఫౌండేషన్ చైర్మెన్ మోరె లక్ష్మణ్ రావు, సుబహాన్(ఫౌండేషన్ టౌన్ ప్రెసిడెంట్), అహమద్ హుస్సేన్, కృపా అగ్నిషరూన్ ట్రస్ట్ సభ్యులు సుమన్ బాబు, సురేష్ తదితరులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. శ్రీ అమ్మ శరణాలయంలోని వృధ్దులకు సహాయం చేయదలచిన ఎవరైనా దాతలు ఉంటే 82972 53484, 91822 44150 అనే ఈ నంబర్లకు సంప్రదించాలని వారు కోరారు.

## మద్యం, ఇసుకపై బహిరంగ చర్చకు సిద్ధమా...



**చాపాడు, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**
నూతన మద్యం పాలసీ, ఇసుకపై మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి కూటమి ప్రభుత్వంపై చేసిన వ్యాఖ్యలపై తెలుగుదేశం పార్టీ పార్లమెంటరీ అధికార ప్రతినిధి మునిశేఖర్ రెడ్డి తీవ్ర స్థాయిలో మండిపడ్డారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ 2019 ఎన్నికల ప్రచారంలో తాము అధికారంలోకి వస్తే మధ్య నిషేధం అమలు చేస్తామని మాట తప్పడంతో పాటు, బేవరేజ్ కార్పొరేషన్ సూరిటి పెట్టి 30వేల కోట్ల అప్పు తెచ్చి సంక్షేమ పథకాలు ముసుగులో ప్రజలపై భారం వేసిన ఘనత ఆయనకు దక్కుతుందన్నారు. మద్యం పాలసీ వచ్చి 72గంటలు కాకముందే కూటమి ప్రభుత్వంపై విమర్శలు అర్థరహితం అన్నారు. గత ప్రభుత్వ హయాంలో ఇసుక అందుబాటులో లేక కార్మికులు ఉపాధి లేక వేలాది కుటుంబాలు ఆత్మహత్యలతో పాటు కల్తీ మద్యం తాగి ఎందరో ప్రాణాలు గాలిలో కలిసిపోయాయని విమర్శించారు. కూటమి ప్రభుత్వం ఏర్పడి నాలుగు నెలలు గడవకముందే నూతన మద్యం పాలసీతో పాటు, ఉచిత ఇసుక అమలు విధానంలో సీనరేజి, జిఎస్టీ, మినహాయింపు హర్షించదగ్గ విశయం అన్నారు.

## మట్టి మజీదు వీధిలో గ్యార్మి సంధర్భంగా అన్నదానం



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**
ప్రొద్దుటూరు పురపాలక సంఘం పరిధిలోని 25వ వార్డు మట్టి మసీదు వీధిలో గ్యార్మి జెండా పండుగ సంధర్భంగా ఆదివారం ఉదయం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు దస్తూమియా అండ్ సన్స్ అధినేత 25వ వార్డు టిడిపి ఇంచార్జ్ ఖాదర్ వలీ తెలిపారు. ఈ సంధర్భంగా శనివారం సాయంత్రం వీధిలోని జెండా చెట్టు దగ్గర గ్యార్మి ఉత్సవాలు ఘనంగా జరుపుకున్నారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివారం ఉదయం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. భక్తులు విరివిగా పాల్గొని దేవుని కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు.

## కొనసాగుతున్న అన్నదానం



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**
ప్రొద్దుటూరు టిడిపి బిసి నాయకులు, శ్రీ కృష్ణాలయ యాదవ సేవా కమిటి అధ్యక్షులు చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో ప్రతి శనివారి మరియు పౌర్ణమిరోజున అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్న సంగతి తెలిసిందే. అందులో భాగంగా శనివారం స్థానిక మైదుకూరు రోడ్డులోని అన్వర్ హాలు సమీపంలో ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమాన్ని చల్లా రాజగోపాల్ యాదవ్ ప్రారంభించారు. ఈ సంధర్భంగా సుమారు 1000మంది అన్నదాన కార్యక్రమంలో పాల్గొని సంతృప్తిని వ్యక్తం చేశారు. ప్రతి శనివారం మరియు పౌర్ణమి రోజున ఏర్పాటుచేసిన అన్నదాన కార్యక్రమం పట్టణంలోని పాదాచారులకు, నిరాశ్రయులకు, ప్రయాణీకులకు ఎంతో ఉపయోగకరంగా ఉందని, అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్న చల్లా రాజగోపాల్ అభినందనీయులని తెలిపారు. ఈ కార్యక్రమంలో చల్లా రవిశంకర్ యాదవ్, మూరబోయిన శ్రీనివాస యాదవ్, సీతంపల్లి రమణ, నల్లం రవిశంకర్, జయచంద్ర యాదవ్, ప్రసాద్, బంగి శివ, యేసునాథ రెడ్డి, ఈశ్వర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సమాచార హక్కు చట్టంపై ప్రజలకు అవగాహణ కలిగి ఉండాలన్న ఏవో

**ముద్దనూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**
ముద్దనూరు మండలంలోని నల్లబల్లె గ్రామ సచివాలయంలో శనివారం సచివాలయ సిబ్బంది, రైతు సేవా కేంద్ర సిబ్బంది గ్రామ ప్రజలకు సమాచార హక్కు చట్టంపై అవగాహణ కార్యక్రమం నిర్వహించినట్లు సమాచార పౌర అధికారి వెంకట కృష్ణారెడ్డి తెలిపారు. ఈ సంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి పౌరుడు సమాచార హక్కు చట్టంపై అవగాహణ పొంది ఎక్కడైనా అవకతవకలకు పాల్పడితే సమాచార హక్కు చట్టం ద్వారా సమాచారం అగడవచ్చును అని తెలిపారు. ప్రతి పౌరుడు భారతదేశంలో నిర్భయంగా సమాచార హక్కు చట్టం సెక్షన్ 67(1) ప్రకారం సమాచారం అడిగే హక్కు ఉందని సూచించారు. సమాచారం కోరిన 30రోజుల లోపల సమాచార అధికారి అడిగిన వివరాలు తప్పకుండా సమాచారాన్ని సెక్షన్ 4(4) ప్రకారం తెలుగు భాషలో ప్రతి పేజిని 2(జె) (ఐఐ) ప్రకారం ధృవీకరణ చేసి ఇవ్వాలని వివరించారు. సమాచారం గడవు లోపల ఇవ్వకపోతే అప్పిలేటు అధికారికి సమాచారం కొరకు ధరఖాస్తు చేసుకోవచ్చునని పేర్కొన్నారు. సమాచారం ఇవ్వని అధికారులపై క్రమశిక్షణా చర్యలు ఉంటాయన్నారు. ఈ చట్టం ద్వారా పారదర్శకంగా, నిజాయితీగా పథకాలు అమలు చేసే విధంగా అధికారులు పనిచేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతు సేవా కేంద్ర సిబ్బంది, సచివాలయం సిబ్బంది, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.



## కస్తూరిభా బాలికల విద్యాలయ సమస్యలు తీరాయి



పాఠశాల పనులను పరిశీలిస్తున్న దృశ్యం

**వీరబల్లి, అక్టోబర్ 19,ప్రభాతవవార్త :**
జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ గత నెల 18వ తేదీన మండల కేంద్రంలోని కస్తూరిభా గురుకుల పాఠశాల తనిఖీ చేయగా విద్యార్థినిలు అక్కడి సమస్యలను కలెక్టరు దృష్టికి తీసుకొచ్చారు. అనంతరం వారితో కలిసి భోంచేశారు. సమస్యలు తీర్చాలని అప్పటి మండల అధికారి అయిన రామచంద్రారెడ్డి అదేశించారు. ఆయన ఆదేశానుశారం ఇన్‌చార్జ్ ఎంపీడీఓగా ఉన్న రామచంద్రారెడ్డి వెంటనే కస్తూరిభా పాఠశాలలో ఉన్న తాగు నీటి సమస్య, మరుగుదొడ్ల సమస్యలపై దృష్టి పెట్టారు. కాగా శనివారం ఆయన పాఠశాలలో జరుగుతున్న పనులను పరిశీలంచారు. ఈ సందర్భంగా ఆయన విలేఖర్లతో మాట్లాడుతూ రెండు బోర్లను బాగు చేసి వాటి నుండి కొత్త ఫైప్‌లైన్ సింటెక్స్ నీటి ట్యాంకుల వరకు వేయడం జరిగిందన్నారు. అదేవిధంగా విధ్యార్థినీలు దుస్తులు ఉతుకుకోవడానికి ప్రత్యేకంగా కుళాయిలు ఏర్పాటు చేశామని. మరుగుదొడ్లపాత ఫైప్‌లైన్ స్థానంలో కొత్త ఫైప్‌లైన్ వేశామన్నారు. అక్కడక్కడా చిన్న చిన్న పనులు ఉన్నాయని రెండు, మూడు రోజులలో పూర్తి చేస్తామన్నారు. కార్యక్రమమంలో పాఠశాల ప్రిన్సిపాల్, పాఠశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## అందుబాటులో ఉంటా..- ఎమ్మెల్యే కిశోర్‌కుమార్‌రెడ్డి



**కలికిరి, అక్టోబరు 19, ప్రభాతవార్త:**
పీలేరు నియోజకవర్గం ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజా సమస్యలు పరిష్కరిస్తానని ఎమ్మెల్యే నల్లారి కిశోర్‌కుమార్‌రెడ్డి అన్నారు. శనివారం తన స్వగృహంలోని నగిరిపల్లె ప్రజలతో ఆయన మమేకమయ్యారు. నియోజకవర్గంలోని మండలాల నుంచి వచ్చిన ప్రజలను ఆప్యాయంగా పలకరించి వారి సమస్యలు తెలుసుకొని వెంటనే స్పందించి సంబంధిత శాఖాధికారులకు సమస్యలు పరిష్కరించాలని ఎమ్మెల్యే ఆదేశించారు. నియోజకవర్గం ప్రజలు తనపై ఎంతో నమ్మకంతో ఎమ్మెల్యేగా గెలిపించారని వారికి సేవ చేస్తానన్నారు. ప్రజలకు ఏ సమస్య ఉన్నా తమను సంప్రదించవచ్చున్నారు. మండలంలోని పంచాయతీలలో మంచినీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. పల్లె పండగ ద్వారా నియోజకవర్గంలోని గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రారంభించి గ్రామాలను అభివృద్ధి చేయడం జరుగుతోందన్నారు. ఈ కార్యక్రమంలో రాజంపేట పార్లమెంటు జిల్లా టీడీపీ ఉపాధ్యక్షులు వాసనూరి చంద్రశేఖర్, చీకటిపల్లె పంచాయతీ మాజీ సర్పంచ్ సుధాకర్‌రెడ్డి, రాష్ట్ర రెడ్డి సంక్షేమ సంఘం కార్యవర్గ సభ్యుడు సత్యనారాయణరెడ్డి, మర్రికుంటపల్లె సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, తెదేపా నాయకులు స్వరూప్‌కుమార్‌రెడ్డి, కొటాల చల్లయ్య, కలికిరి మండలం టీడీపీ మైనార్టీ నాయకులు మున్వర్ అలీ, టీడీపీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## ముమ్మరంగా పారిశుద్ధ్య పనులు



**కలికిరి, అక్టోబరు 19, ప్రభాతవార్త:**
మండలంలోని మర్రికుంటపల్లె పంచాయతీలో శనివారం స్థానిక సర్పంచ్ ఎ.రెడ్డిరామ్, పంచాయతీ కార్యదర్శి నవాజుల్లాలు ఎంపీడీవో భానుమూర్తిరావు ఆదేశాల మేరకు పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. ఇటీవల కురిసిన వర్షాలకు మురుగునీరు, వర్షపు నీరు కలుషితమై అంటురోగాలు ప్రబలే ప్రమాదం ఉందని వెంటనే గ్రామాల్లో పారిశుద్ధ్య చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ ఆదేశాలు జారీ చేయడం జరిగింది. దీంతో శనివారం డ్రైనేజీ కాలువలు, మంచినీటి ట్యాంకులు శుభ్రపరిచి క్లోరినేషన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి జనీఫారాణి,కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## నిర్లక్ష్యం వహిస్తే చర్యలు తప్పవు

**కలికిరి, అక్టోబరు 19, ప్రభాతవార్త:**



మండలంలోని సచివాలయాలలో విధులు నిర్వహిస్తున్న పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది సమయపాలన పాటించడంలో కానీ, విధి నిర్వహణలో నిర్లక్షనయం వహిస్తే వారిపై చర్యలు తప్పవని ఎంపీడీవో భానుమూర్తిరావు హెచ్చరించారు. శనివారం ఎంపీడీవో మాట్లాడుతూ జిల్లా కలెక్టర్ చామకూరి శ్రీధర్ టెలికాన్ఫరెన్స్ నిర్వహించడం జరిగిందన్నారు. సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శులు 10-30 లోపే చేరుకోవాలని సాయంత్రం 5 గంటల వరకు సచివాలయంలో ప్రజలకు అందుబాటులో ఉండి సేవలు అందించాలన్నారు. ఎవరైనా సమయ పాలన పాటించకున్నా విధి నిర్వహణలో నిర్లక్ష్యం వహించి గైర్హాజరైతే వారిపై చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఎంపీడీవో తెలిపారు. ప్రతి ఒక్కరూ జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు సమయపాలన పాటించాలని ఎంపీడీవో సూచించారు.

## అంగన్‌వాడీ కేంద్రంలో సామాజిక వేడుక



**లక్కిరెడ్డిపల్లె, అక్టోబర్ 19, ప్రభాతవార్త :**
మండల పరిధిలోని చింతకుంటవాండ్లపల్లె అంగన్‌వాడీ సెంటర్‌లో శనివారం సామాజిక వేడుక కార్యక్రమం నిర్వహించారు. ఈ సామాజిక వేడుకల్లో గర్భవతులు, బాలింతలు, కిషోర బాలికలు పాల్గొన్నారు. ఇందులో మునగాకు యొక్క ప్రాముఖ్యత గురించి విటమిన్ ఏ, విటమిన్ సి. కెరోటిన్ సమృద్ధిగా మునగాకులో ఉంటుందని తల్లులకు తెలియజేశారు. మునగాకు పప్పు, మునగాకు కారంపొడి, తాలింపు, పచ్చడి, మునగాకు పకోడ, చపాతి వంటి రకాలను లబ్దిదారులకు చేసి చూపించారు. ఈ వేడుకకు ఐసిడిఎస్ సిడిపిఓ పద్మావతి, అంగన్‌వాడి వర్కర్లు అయేషా, స్వప్న, సల్మా పాల్గొన్నారు.

## ఈ క్రాప్ నమోదుపై
# అభ్యంతరాలు తెలపండి

**మదనపల్లె, అక్టోబర్ 19 ప్రభాతవార్త :**
మండలంలోని ఖరీఫ్ సీజన్ 2024లో రైతులు సాగు చేసిన పంటల వివరాలను సంబంధిత ఆర్‌బికెల్లో ప్రచురించామని ఇందులో ఏమైనా అభ్యంతరాలు ఉంటే తెలపాలని ఏఓ మురళీ మోహన్ శనివారం తెలిపారు.

## వ్యవసాయ పద్ధతులను పాటిస్తే
# అధిక దిగుబడి పొందవచ్చు



**రామాపురం, అక్టోబరు 19, ప్రభాతవార్త:**
రైతులు తమ పంట పొలాలను సాగు చేసేటప్పుడు వ్యవసాయ పద్ధతులు పాటించి అధిక దిగుబడులు పొందవచ్చని మండల వ్యవసాయాధికారిని వై.నాగమణి అన్నారు. పొలంబడి కార్యక్రమంలో భాగంగా గోపగుడిపల్లి గ్రామంలో వేరుశనగ పంటలో క్షేత్ర దినోత్సవం శనివారం పొలంబడి కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో రైతు పద్ధతికి సమగ్ర వ్యవసాయ పద్ధతులు పాటించిన పొలానికి మధ్య దిగుబడిలో వ్యత్యాసాలను గమనించడం జరిగిందన్నారు. సమగ్ర వ్యవసాయ పద్ధతులు పాటించిన పొలంలో అధిక దిగుబడి రావడం జరిగిందని ఎందుకంటే సమగ్ర పోషక యాజమాన్యం, సమగ్ర ఎరువుల యాజమాన్యం, సమగ్ర మరియు తెగుళ్ల యాజమాన్యం చేయడం ద్వారా అధిక దిగుబడికి దోహదం అయిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వనరుల కేంద్రం నుంచి వ్యవసాయ అధికారులు అలాగే కృషి విజ్ఞాన కేంద్రం కడప నుంచి శాస్త్రవేత్తలు రైతు సేవా కేంద్రం సిబ్బంది గ్రామ రైతులు పాల్గొన్నారు.

## ఉపసర్పంచ్, వార్డు మెంబర్లకు శిక్షణ తరగతులు



**రామాపురం, అక్టోబరు 19, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో శనివారం 13 గ్రామ పంచాయతీల ఉప సర్పంచులకు, వార్డుమెంబర్లకు శిక్షణ తరగతులను నిర్వహించినట్లు ఎంపీడీవో జాషువా అన్నారు. ఈ సమావేశంలో ఆయన గ్రామ పంచాయతీల అభివృద్ధికి ఉప సర్పంచులు, వవార్డు మెంబర్లు బాధ్యత తీసుకోవాలన్నారు. ప్రస్తుత వర్షాభావ పరిస్థితుల్లో గ్రామాల్లో అంటువ్యాధులు ప్రబలకుండా ముందు జాగ్రత్త చర్యగా కృషి చేయాలన్నారు. కార్యక్రమంలో ఈఓపీఆర్డీ పట్నాయక్, ఏవో చాన్‌బాషా, ఉపసర్పంచ్‌లు మహబూబ్ బాషా, రామ్మోహన్‌రెడ్డి, వార్డు మెంబర్లు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణా లేని సమాజాన్ని స్థాపించడమే లక్ష్యం




ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

**మదనపల్లె, అక్టోబర్ 19 ప్రభాతవార్త :**
మానవ అక్రమ రవాణా లేని సమాజాన్ని స్థాపించడమే అందరి లక్ష్యమంటూ నడక అనే బహుత్తర నిశ్శబ్ద నడకను వాక్ ఫర్ ఫ్రీడ్ వారు గ్రామజ్యోతి సొసైటి ఆద్వర్యంలో శనివారం ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంఆనికి ముఖ్య అతిధులుగా ప్రిన్సిపాల్ సివిల్ జడ్జి వెంకటేశ్వర్ నాయక్ పాల్గొని అక్రమ రవాణా లేని సమాజాన్ని స్థాపించాలని అందరి భాగస్వామ్యంతో నిరన్మూళనకు కృషి చేస్తామని తెలిపారు. అక్రమ రవాణాకు గురైన పిల్లలకు మహిళలకు 1098న, 181, 100వంటి టోల్‌ఫ్రీ నెంబర్‌పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్ సిఐ చాంద్‌బాషా, గ్రామ జ్యోతి సొసైటి సుబ్రద, జడ్పినహైస్కూల్ హెచ్ఎం సుబ్బారెడ్డి, మౌలానా అంజాద్‌ఖాన్, ఐసిడిఎస్ రమణమ్మలు పాల్గొన్నారు.

## వాలంటీర్ల ఆందోళనకు ఏఐటియుసి మద్దతు




సమావేశంలో మాట్లాడుతున్న సాంబశివ

**మదనపల్లె, అక్టోబర్ 19 ప్రభాతవార్త :**
రాష్ట్ర వ్యాప్తంగా రెండులక్షల 60వేల మంది వాలంటీర్లను కొనసాగించాలని కోరుతూ జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద వాలంటీర్లు చేపడుతున్న ఆందోళనకు ఏఐటియుసి జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ ఎన్నికల ముందు చంద్రబాబునాయుడు రాష్ట్రంలోని రెండులక్షల 60వేల మంది వాలంటీర్లందరిని కొనసాగిస్తామని, పదివేలు వేతనం ఇస్తామని హామీ ఇచ్చారని అధికారంలోకి వచ్చి నాలుగు నెలలు గడుస్తుందని తెలిపారు. కరోనా సమయంలో ప్రజలకు ప్రాణాలకు తెగించి పనిచేసినా ఉద్యోగ భద్రత లేకపోవడం తీవ్ర నిరాశకు గురిచేస్తొందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి పట్టణ కార్యదర్శి తిరుమల, మురళి, వెంకటరణ, ఆటోవర్కర్స్ యూనియన్ నాయకులు రవి తదితరులు పాల్గొన్నారు.

## అడ్మిషన్లు గడువు పెంపు

**మదనపల్లెక్రైం, అక్టోబర్ 19 ప్రభాతవార్త :**
మదనపల్లెలో ఓపెన్ టెన్త్, ఇంటర్ అడ్మిషన్లకు ధరఖాస్తు గడువును ఈనెల 25 వరకు పొడగించినట్లు ఓపెన్ స్కూల్ స్టడీ సెంటర్ అసిస్టెంట్ కోఆర్డినేటర్ పఠాన్‌మహమ్మద్‌ఖాన్ తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వివిధ కారణాల మద్యలో చదువు మానేసిన విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆదివారం జడ్పిహైస్కూల్‌లో టెన్త్, ఇంటర్ తరగతుల్లో స్పాట్ అడ్మిషన్లు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

## బలిజలు అన్ని రంగాల్లో రాణించాలి

**మదనపల్లెక్రైం, అక్టోబర్ 19 ప్రభాతవార్త :**
బలిజలు అన్ని రంగాల్లో రాణించాలని ఆసంఘం నాయకులు నరసయ్య, అంజనేయ కుమార్, శివరామ్, రేగడి ప్రసాద్, పవన్‌లు ఆకాక్షించారు. శనివారం పట్టణంలోని ప్రెస్‌క్లబ్‌లో వారు మాట్లాడుతూ బలిజ సామాజిక వర్గంలోని యువత వారు ఎంచుకొన్న అన్ని రంగాలలో స్థిరపడేందుకు రాయలసీమలోని బలిజ సామాజిక వర్గానికి చెందిన అందరూ ముందుకు వచ్చి ప్రోత్సాహం ఇవ్వాలని పిలుపునిచ్చారు. అంతేకాకుండా పట్టణంలో స్కిల్ డెవలప్‌మెంటు భవనం నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో బలిజసంఘం నాయకులు పాల్గొన్నారు.




సమావేశంలో మాట్లాడుతున్న బలిజ సంఘం నాయకులు

## గెవితిమ్మరాయస్వామికి పూజలు

**మదనపల్లెక్రైం, అక్టోబర్ 19 ప్రభాతవార్త :**



పూజలు నిర్వహిస్తున్న దృశ్యం

మండలంలోని దిన్నిపల్లె సమీపంలోని కొండపై వెలసిన గెవితిమ్మరాయస్వామి ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు కులశేఖర్ బట్టర్ ఆధ్వర్యంలో అర్చకులు శ్రీనివాసరావు స్వామివారికి ఉదయం ఆలయ శుద్దిచేసి పలు రకాల పుష్పాలతో అలంకరణ చేసి అర్చనలు అభిషేకాలు నిర్వహించి భక్తులకు ధర్శనభాగ్యం కల్పించి వారికి తీర్థ ప్రసాదాలు అందజేశారు. భక్తులు గోవిందా గోవిందా అంటూ నామస్మరణలతో మారిమ్రోగిన గెవితిమ్మరాయస్వామి ఆలయం అలాగే మండల కేంద్రంలోని చెంబకూరు రోడ్డులో ఉన్న శనేశ్వరస్వామి ఆలయంలో స్వామివారికి అర్చనలు, అభిషేకాలు, నిర్వహించిన పూజారి నాగార్జున భక్తులకు స్వామివారిని దర్శనం కల్పించి తీర్థ ప్రసాదాలు అందజేశారు.

## స్పందనకు వందనం



జేసీబీతో శుభ్రపరుస్తున్న పంచాయతీ సిబ్బంది

**పీలేరు, అక్టోబరు 19 ప్రభాతవార్తః**
పట్టణంలోని యర్రమరెడ్డి గుట్ట మార్గంలోని రైల్వే బ్రిడ్జి వద్ద స్థానిక పంచాయతీ అధికారులు స్పందించి ప్రజా సమస్యలు పరిష్కరించడంలో, అభివద్ధిపై ఎప్పుడు ముందంజలో ఉంటామని తెలియజేస్తూ పై సమస్య రెండు పంచాయతీలతో రైల్వే శాఖతో ముడిపడి ఉన్నది. బోడుమలుల్లవారిపల్లెపీలేరు గ్రామ పంచాయతీ అయినప్పటికి ప్రజల సౌకర్యార్థం శనివారం ఉదయం నుంచి జేసీబీతో ముమ్మరంగా పనులు చేయించి మురుగును తొలగించారు. ప్రస్తుతం వర్షాకాల పరిస్థితులు కారణంగా వర్షపు నీరు కూడా రోడ్డుపై నిలుస్తున్నది. అంతేకాక ఇది పూర్తిగా రైల్వేశాఖ వారు ముందస్తు అనుమతులు వచ్చిన అనంతరం సదరు కాలువ నిర్మాణం చేపట్టవలసిన అవసరం ఉన్నది. ఇరువురు గ్రామ పంచాయతీలు కలిసి సమన్వయంతో సదరు సమస్యను పరిష్కరించాలన్నా కూడా రైల్వే అధికారులు నుంచి ఎలాంటి అనుమతి వచ్చేలా కనిపించడంలేదు ఎందుకంటే అక్కడ రైల్వే లైను కు సంబంధించి కేబుల్స్ ఉన్నాయని తెలిసింది. ఎప్పటికప్పుడు గ్రామ పంచాయతీ వారు అక్కడ పారిశుద్ధ్య కార్మికులను ఉపయోగించి ప్రజలకు ఇబ్బంది లేకుండా చూస్తామని పంచాయతీ ఈఓ గురుమోహన్ అన్నారు. పంచాయతీ అధికారులు స్పందించినందుకు ప్రజలు ధన్యవాదాలు తెలిపారు.

## జానం గంగిరెడ్డికి గౌరవ డాక్టరేట్ అవార్డు




డాక్టరేట్ అవార్డు అందుకుంటున్న జానం గంగిరెడ్డి

**పీలేరు, అక్టోబరు 19 ప్రభాతవార్తః**
అక్కినేని నాగేశ్వరరావు శత జయంతి ఉత్సవాలు హైదరాబాదులోని ఆడిటోరియంలో శుక్రవారం ఫ్రెండ్‌షిప్ మినిస్ట్రీస్ హైదరాబాదు ఆధ్వర్యంలో పలువురు రచయితలు, గాయకులకు కళాకారులు సాంఘిక సేవకులకు గౌరవ డాక్టరేట్ అవార్డులు బహుకరించడం జరిగింది. అలాగే ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ ఆద్వర్యంలో డాక్టర్ అక్కినేని నాగేశ్వరరావు సిని అవార్డులు బహుకరించారు. ఈ సందర్భంగా జరిగిన గాన కచేరిలో తెలుగు రాష్ట్రాలలోని గాయనీ గాయకులు అక్కినేని నాగేశ్వరరావు సినిమాలో పాటలు ఆలపించారు. అందులో భాగంగా వివిధ రంగాలలో తన అమూల్యమైన సేవలు అందించిన పీలేరుకు చెందిన జానం గంగిరెడ్డికి ఫ్రెండ్‌షిప్ మినిస్ట్రీస్ హైదరాబాదు వారు గౌరవ డాక్టరేట్ అవార్డును హైదరాబాదు సిటీ సివిల్ కోర్టు సీనియర్ సూపరింటెండెంట్ డాక్టర్ అంజనికుమార్, తెలంగాణ విద్యాశాఖ మాజీ జాయింట్ డైరెక్టర్ డాక్టర్ పాలడుగు సరోజినీదేవి, సీనియర్‌కవి విశ్లేషకులు డాక్టర్ రామకష్ణ, ప్రముఖ సినీ నిర్మాత, దర్శకులు డాక్టర్ మిద్దె శ్రీకాంత్‌రెడ్డి తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల ఐఎన్‌టీయూసీ ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ చేతుల మీదుగా బహుకరించడం జరిగింది. పైకార్యక్రమంలో ఫ్రెండిషిప్ మినిస్ట్రీస్, ఇందిరా ఆర్ట్స్ ఫౌండేషన్ నిర్వాహకులు రెండు తెలుగు రాష్ట్రాల నుంచి నత్య కళాకారులు, గాయని గాయకులు పాల్గొన్నారు.

## 22 నుండి ఆధార్ స్పెషల్ క్యాంపులు

**పులివెందుల రూరల్, అక్టోబరు 19, ప్రభాతవార్త ః**
పులివెందుల పురపాలిక పరిధిలో ఈనెల 22నుండి ఆధార్ స్పెషల్ క్యాంపులు నిర్వహించనున్నట్లు పురపాలిక కమీషనరు రాముడు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. 22న వెంకటాపురం ప్రాథమిక పాఠశాల, నగరిగుట్ట జడ్పీ హైస్కూల్, 23న అహోబిళాపురం ప్రాథమిక పాఠశాల, మెయిన్‌రోడ్డులోని రమణప్పసత్రం హైస్కూల్, 24న కడప రోడ్డులోని బాలయోగి గురుకుల పాఠశాల, వైఎస్‌విఆర్‌ఎం బాలికల జూనియర్ కాలేజి, 25న ఎస్‌బీఐ కాలనీలోని అంగన్వాడీ కేంద్రం, ప్రభుత్వ జూనియర్ కాలేజిలలో ఆధార్ స్పెషల్ క్యాంపులు ఏర్పాటు చేసినట్లు ఆయన తెలిపారు. బయోమెట్రిక్, డాక్యుమెంట్స్ అప్‌డేషన్ పెండింగ్‌లో ఉన్న వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

## యువత సామాజిక బాధ్యత కలిగి ఉండాలి

**వీరపునాయునిపల్లె, అక్టోబరు 19, ప్రభాతవార్త ః**



యువత సామాజిక బాధ్యత కలిగి ఉండాలని గంగిరెడ్డిపల్లె ఎస్సై మంజునాథ అన్నారు. మండలంలోని ఉరుటూరులో ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు బహిరంగ ప్రదేశాలలో మద్యం సేవించి పారేసిన వ్యర్థాలను శుభ్రం చేశారు. ఆ ప్రాంతంలో యువతకు ఉపయోగపడేవిధంగా వాలీబాల్ ఆడుకునేందుకు ఏర్పాట్లు చేశారు. అలాగే యువతతో కలిసి పోలీసులు వాలీబాల్ ఆడారు. ఈ ప్రాంతాన్ని ఇలాగే శుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలు ఎక్కడైనా జరుగుతూ ఉంటే తమ దృష్టికి తేవాలని కోరారు.

## వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలు తప్పనిసరి

**రైల్వేకోడూరు,అక్టోబర్ 19,ప్రభాతవార్త:**
మండలంలో వ్యవసాయదారులు అధికారుల సూచనలను సలహాలను తప్పనిసరిగా పాటించాలని రైల్వేకోడూరు వ్యవసాయ అధికారి సుధాకర్ అన్నారు. మండలంలోని నారాయణ రాజు పోడు, ఉర్లగడ్డ పాడు గ్రామాలలో పొలం పిలుస్తుంది,అనే కార్యక్రమాన్ని భారీ వర్షాలను దృష్టిలో ఉంచుకొని రైతులు వ్యవసాయ శాస్త్రవేత్తల సూచనలను పాటించాలని తెలిపారు.ముఖ్యంగా పంటలకు వచ్చే తెగుళ్ల విషయాన్ని సంబంధిత వ్యవసాయ కార్యాలయంలో అధికారులను సంప్రదించాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పశు వైద్యులు విహెచ్ఎతో పాటు ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## స్కీం బోరుకు మరమ్మత్తులు - తీరిన నీటి ఎద్దడి



స్కీంబోరును రిపేరు చేయిస్తున్న సర్పంచ్

**వీరబల్లి, అక్టోబర్ 19,ప్రభాతవవార్త :**
మండలంలోని మట్లి గ్రామ పంచాయితీ పెద్దూరులో చెడిపోయిన త్రాగునీటి స్కీం బొరు మోటారు ను శనివారం సర్పంచ్ సోమారపు నాగార్జునాచారి మరమ్మత్తులు చేయించడంతో గ్రామంలో త్రాగునీటి సమస్య పరిష్కారమైంది. త్రాగునీటి సమస్యతో మహిళలు ఇక్కట్లకు గురౌతున్నారని సర్పంచ్ గ్రహించి త్రాగునీటి సమస్య పరిష్కరించారు. పంచాయితీలోని అన్ని పల్లెల్లో ప్రభుత్వ మరియు అధికారుల సహకారంతో త్రాగునీటి సమస్య తలెత్తకుండా కట్టుదిట్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు సర్పంచ్ నాగార్జునాచారి తెలిపారు. ప్రజా సమస్యలు పరిష్కరించడమే తమ ధ్యేయంగా పని చేస్తున్నామని ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దడానికి అంకితభావంతో పని చేస్తున్నట్లు సర్పంచ్ నాగార్జునాచారి తెలిపారు.

## రూ. రెండు లక్షల భీమా అందజేత



చెక్కును అందజేస్తున్న బ్యాంక్ అధికారులు

**రాజంపేట,అక్టోబర్ 19,ప్రభాతవవార్త :**
ఇటీవల మరణించిన తమ్మిరెడ్డి చంగల్‌రెడ్డి కుటుంభ సభ్యులకు ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు మేనేజర్ రెండు లక్షల చెక్కును అందించారు. ఆంధ్రప్రగతి గ్రామీణ బ్యాంకు నందు అతను ప్రధాన మంత్రి జీవన జ్యోతి భీమా పొంది ఉండడంతో అతని కుటుంబ సభ్యులకు భీమా చెక్కును అందించారు. మృతును భార్య అయిన తమ్మిరెడ్డి రాణెమ్మ తన భర్త జీవన జ్యోతి భీమా పొందిన విషయం కూడా తమకు తెలియదని బ్యాంకు అధికారులు చొరవ తీసుకొని తమకు భీమా అందేటట్లు చేశారని వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో బ్యాంక్ అధికారులు కే,చంద్రశేఖర్, వి శశికళ పాల్గొన్నారు.

## బోరెడ్డిగారిపల్లెలో బోరు ఏర్పాటు



**గాలివీడు, అక్టోబర్ 19(ప్రభాతవార్త):**
మండలంలోని బోరెడ్డిగారిపల్లె మైనార్టీల విజ్ఞప్తి మేరకు మంత్రి రాంప్రసాద్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆయన సోదరుడు లక్ష్మీప్రసాద్‌రెడ్డి చొరవతో బోరు డ్రిల్ చేసినట్లు టీడీపీ నాయకులు తెలిపారు. శనివారం బోరెడ్డిగారిపల్లెలో తాగునీటి సమస్య పరిష్కారం కోసం బోరు బండికి పూజలు చేసి డ్రిల్ చేశారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు నాగేశ్వరరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు వెంకట్రామిరెడ్డి, మైనార్టీ నాయకులు మహమ్మద్‌రఫీ, బాబ్జీ, లాల్‌బాషా, సలీంబాషా, అబ్దుల్‌నబీ, ఖాదర్‌వలీఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## డైస్లెక్సియాను అధిగమించవచ్చు




**గాలివీడు, అక్టోబర్ 19(ప్రభాతవార్త):**
అవగాహన పెంచడం మరియు సహాయక పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా డైస్లెకియాను అధిగమించి విద్యార్థులలో సమర్థవంతమైన కమ్యూనికేషన్ నైపుణ్యాలను అభివృద్ధి చేయవచ్చని ఎంఈఓ-2 వేల్పుల శ్రీనివాసులు అన్నారు. శనివారం మండల కేంద్రంలోని భవిత కేంద్రంలో సమగ్ర శిక్ష రాష్ట్ర సంచాలకుల ఆదేశాల మేరకు డైస్లెక్సియాపై అవగాహనా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ డైస్లెకియా అనేది పఠనం మరియు ఇతర భాషా ఆధారిత అభిజ్ఞా నైపుణ్యాలను ప్రభావితం చేసే అభ్యాస రుగ్మత అన్నారు. దీనిని అధిగమించడానికి బహుళ ఇంద్రియాలను నిమగ్నం చేసి మల్టీ సెన్సరీ పద్ధతులు, ఆడియో బుక్స్ వంటి సాంకేతిక సహాయాలతో అధిగమించవచ్చున్నారు. అంతేగాక అధ్యాపకులు, తల్లిదండ్రులు మరియు కౌన్సిలింగ్ నిపుణులు, సహాయక పద్ధతులను ప్రోత్సహించడం ద్వారా అభ్యాస వైకల్యాలు ఉన్న వ్యక్తులు వారి పూర్తి సామర్థ్యాన్ని సాధించడంలో సహాయడపతుందున్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు వెంకటచలపతి, ఐఈఆర్‌పీ కలందర్, కృష్ణవేణి, విద్యార్థులు, వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## ముగిసిన శిక్షణా తరగతులు

**గాలివీడు, అక్టోబర్ 19(ప్రభాతవార్త):**
మండలంలోని ప్రతి గ్రామ పంచాయతీ నుంచి ఉపసర్పంచి, ఒక మహిళ, ఒక పురుష వార్డు మెంబర్లకు రెండు రోజుల నుంచి ఇస్తున్న శిక్షణా తరగతులు శనివారంతో ముగిశాయి. మండల పరిషత్ ఆఫీసు నందు జరిగిన ఈ శిక్షనా కార్యక్రమంలో శిక్షకులు వార్డు మెంబర్లకు, ఉపసర్పంచులకు శిక్షణా కార్యక్రమంలో పారిశుధ్యం, గ్రామ పంచాయతీలలో వార్డు మెంబర్లు, ఉపసర్పంచుల పాత్ర, పంచాయతీరాజ్ చట్టం, రోజు పంచాయతీల ఆర్థిక వ్యవహారాలు, పంచాయతీల పరిధిలో లేఅవుట్స్, నియమ నిబంధనలు, కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలు, వీటిలో ఉపసర్పంచ్, వార్డు మెంబర్ల పాత్ర గురించి రెండు రోజుల పాటు జరిగిన శిక్షణా కార్యక్రమంలో వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ జవహర్‌బాబు మాట్లాడుతూ పంచాయతీరాజ్ విషయంలో ఈ ప్రభుత్వం చాలా పట్టుదలతో ఉందని, నిధుల విడుదల, ఎంజీఎన్‌ఆర్‌ఈజీఎస్ వలన మీ మౌలిక వసతులు పూర్తి స్థాయిలో పంచాయతీలలో ఏర్పరచడం రాష్ట్ర ప్రభుత్వ లక్ష్యమని తెలిపారు. చివరి రోజైన శనివారం ఉపసర్పంచులకు, వార్డు మెంబర్లకు సర్టిఫికెట్లు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమంలో ఈఓపీఆర్‌డీ శ్రీనివాసులు, కార్యాలయం ఏఓ జాబీర్‌అహమ్మద్, కార్యాలయ సిబ్బంది ఇంద్రనాధరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మోటారు వాహనాల చట్టం హమాలీలకూ వర్తింపు

(వారికి భీమా పరిహారం చెల్లించాల్సిందేనన్న కేరళ హైకోర్టు)

**బద్వేలు లీగల్, అక్టోబరు 19 ప్రభాతవార్త :**
లారీలలో, ట్రక్కులలో సరుకులను నింపడం, దించడం (లోడింగ్, అన్ లోడింగ్) లాంటి పనులు చేసే హమాలీలకు మోటారు వాహనాల చట్టం-1988 సెక్షన్-147 (1)సి వర్తిస్తుందని, అందువల్ల 1923వ సంవత్సరంపు ఉద్యోగుల నష్ట పరిహారం చట్టం క్రింద భీమా పరిహారం పొందే హక్కు వారికి ఉంటుందని కేరళ హైకోర్టు తేల్చి చెప్పింది. యునైటెడ్ ఇండియా ఇన్సూరెన్స్ కంపెనీ లిమిటెడ్ ఎదిరి అబ్దుల్ రజాక్ ఓవి (2023 కెఇఅర్ 70095) ఎంఎఫ్ఎ (ఇసిసి నెం.76/2020 ఇసిసి నెం.116/2017) ఆఫ్ ఇండస్ట్రియల్ ట్రిబ్యునల్ అండ్ ఎంప్లాయీస్ కాంపెన్‌జేషన్ కమీషనర్ కొజికోడ్ కేసులో ఉన్నత న్యాయ స్థానం ఈ మేరకు తీర్పు వెలువరించింది. ఒక టిప్పర్ లారీలో మట్టిని నింపుతున్న కార్మికుడిపై కొబ్బరి చెట్టు విరిగిపడి గాయపడిన ఆ కార్మికునికి చికిత్స ఖర్చులతో పాటు నష్ట పరిహారం కూడా ఇవ్వాలని ఉద్యోగుల నష్ట పరిహార కమీషనర్ భీమా కంపెనీని ఆదేశించారు. కమీషనర్ నిర్ణయాన్ని సవాల్ చేస్తూ భీమా కంపెనీ హైకోర్టులో అప్పీలు చేయగా హైకోర్టు దీనిని కొట్టివేస్తూ లారీలోకి సరుకులను నింపడం, దించడం అనేది సరుకు రవాణా వాహన వినియోగంలో అంతర్భాగమేనని, అందు వల్ల కార్మికునికి మోటారు వాహనాల చట్టంలోని సెక్షన్-147(1)సి వర్తిస్తుందని హైకోర్టు తేల్చి చెప్పింది. వాహనంలోకి సరుకులను ఎక్కించడం, దించడం అనగా లోడింగ్, అన్ లోడింగ్ అనేది వాహన వినియోగంలో విడదీయరాని అంతర్భాగమని, ఆ పని చేసే కార్మికులకు మోటారు వాహనాల చట్టం సెక్షన్-147(1)సి వర్తించకపోతే ఆ నిబంధన అర్థ రహితమని, ప్రమాదవశాత్తు కార్మికులు గాయపడినపుడు వారికి నష్ట పరిహారం ఇప్పించడానికి ఉద్దేశించిన సంక్షేమ చట్టం ఈ ఉద్యోగుల నష్ట పరిహార చట్టమే అనే విషయాన్ని అందరూ గుర్తించాలని ధర్మాసనం పేర్కొనింది.

## మొక్కలు నాటి పర్యవరణాన్ని కాపాడండి : ఎమ్మెల్యే

**మదనపల్లె, అక్టోబర్ 19 ప్రభాతవార్త :**
మొక్కలు విరివిగా నాటి పర్యావరణాన్ని పరిరక్షించుకోవాలంటూ ఎమ్మెల్యే షాజహాన్‌బాషా తెలిపారు. శనివారం శేషమహాల్ థియోటర్ వెనుకభాగాన మున్సిపల్ కమీషనర్ ప్రమీల ఆధ్వర్యంలో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే షాజహాన్‌బాషా ముఖ్య అతిథిగా హాజరై మొక్కలు నాటారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మొక్కలను విరివిగా పెంచితే కాలుష్య నియంత్రణను చేపట్టవచ్చునన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ భాగస్వామ్యులై పట్టణాన్ని పరిశుభ్రంగా ఉంచాలన్నారు. స్వభావ స్వచ్ఛత, సంస్కార స్వచ్ఛత కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. స్వచ్ఛభారత్ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్‌పర్సన్ మనూజారెడ్డి, కమీషనర్ ప్రమీల, డిఈలు, ఏఈలు, సిబ్బంది పాల్గొన్నారు.



మొక్కలు నాటుతున్న దృశ్యం

## పల్లెపండుగ కార్యక్రమంలో భూమిపూజ



సిమెంటురోడ్ నిర్మాణంనకు భూమి పూజ చేస్తున్న ఎంపిడిఓ రమణారెడ్డి

**రాజుపాళెం,అక్టోబరు19,ప్రభాతవార్త.**
మండల పరిధిలోని కొర్రపాడు,రాజుపాళెం గ్రామాలలో శనివారం ఎంపిడిఓ రమణారెడ్డి ఆద్వర్యంలో సర్పంచ్‌లు శ్రీనివాసులరెడ్డి, సాజియా టిడిపి నాయకులు సానావెంకటసుబ్బారెడ్డి, జయరామిరెడ్డిలు సిమెంటు రోడ్లకు కొబ్బరికాయ కొట్టి భూమిపూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎంపిడిఓ రమణారెడ్డి మాట్లాడుతూ కొర్రపాడులో రూ.30లక్షలు, రాజుపాళెంలో రూ.35లక్షల జాతీయ గ్రామీణ ఉపాధిహామి నిధులతో ప్రభుత్వం చేపడుతున్న సిమెంటు రోడ్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న పల్లెపండుగ కార్యక్రమంలో ప్రతి గ్రామంలో అభివృద్ది పనులకు శ్రీకారం చుట్టినట్లు ఎంపిడిఓ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏపిఓ లక్ష్మీ నారాయణ, పంచాయితీ కార్యదర్శులు రామాంజనమ్మ, పణీంద్ర, జెఇ కరుణ, మండల ఇంచార్జు ఏఇ నరేష్,సచివాలయ ఇంజనీరింగ్ అసిస్టంట్‌లు నరశింహ్మ, సువర్ణ, టిఏ మాధవి, ఏఇఓ సుమలత, ఇతర నాయకులు పాల్గొన్నారు.

## మునగాకు తీసుకుందాం..
## ఆరోగ్యాన్ని కాపాడుకుందాం



**రామాపురం, అక్టోబరు 19, ప్రభాతవార్త:**
గర్భవతులు, బాలింతలు ఆరోగ్యంగా ఉండాలంటే మునగాకు తీసుకుందాం ఆరోగ్యాన్ని కాపాడుకుందాం అని లక్కిరెడ్డిపల్లి సీడీపీవో పద్మావతి తెలిపారు. మండలంలోని గువ్వల చెరువు సెక్టారులోని బంగ్లాదేశ్ అంగన్‌వాడీ కేంద్రంలో శనివారం గర్భవతులకు, బాలింతలకు, మహిళలకు ఆరోగ్యం, ఆహార పదార్థాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రతి మహిళ, గర్భవతులు, బాలింతలు తీసుకునే ఆహారంలో విటమిన్ ఏ, బి1, బి2, బి3, బి6, సి, కాల్షియం అన్నీ మునగాకులో ఉంటాయని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ హుసేనమ్మ, పద్మజ, అంగన్‌వాడీ టీచర్లు, బాలింతలు, మహిళలు పాల్గొన్నారు.

## స్వర్ణోత్సవ మహాసభలను విజయవంతం చేయండి



**వేంపల్లె, అక్టోబరు 19, ప్రభాతవార్త :**
యూటీఎఫ్ భవన్‌లో ఈనెల 20న జరగనున్న యూటీఎఫ్ స్వర్ణోత్సవ జిల్లా మహాసభలను విజయవంతం చేయాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి చెరుకూరి శ్రీనివాసులు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. శనివారం పాములూరులోని జడ్పీ హైస్కూల్‌లో జిల్లా మహాసభల కరపత్రాలను ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, యూటీఎఫ్ నాయకులతో కలిసి ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యూటీఎఫ్ ఆవిర్భవించి 50ఏళ్లు పూర్తయిన సందర్భంగా స్వర్ణోత్సవ మహాసభలను జిల్లాలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో యూటీఎఫ్ జిల్లా కౌన్సిలరు కృష్ణారెడ్డి, మండల ప్రధానకార్యదర్శి శ్రీనివాసులు, పాఠశాలప్రధానోపాధ్యాయుడు సుబ్బారెడ్డి, ఉపాధ్యాయులు రామకృష్ణారెడ్డి, మేరీ, గుపా పాల్గొన్నారు.

## ముద్దనూరు పట్టణంలో కవాతు నిర్వహించిన డీఎస్పీ



**ముద్దనూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**
ముద్దనూరు పట్టణంలో పోలీస్ కవాతును నిర్వహించడం జరిగింది. కడప జిల్లా ఎస్పీ హర్షవర్ధన్ రాజు ఆదేశాల మేరకు, శాంతి భద్రతల దృష్ట్యా పట్టణంలో శనివారం నాడు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా తగు జాగ్రత్తలు తీసుకునేందుకు కవాతు నిర్వహించడం జరిగిందని పులివెందుల డీఎస్పీ మురళీ నాయక్ తెలిపారు. ముద్దనూరు పట్టణం నాలుగు రోడ్ల కూడలి నందు బ్రాంది షాప్ వివాదంలో జమ్మలమడుగు టిడిపి ఇన్చార్జి భూపేష్ రెడ్డి వర్గీయులు బ్రాందీ షాప్ ఓపెనింగ్ చేస్తుండగా జమ్మలమడుగు బిజెపి ఎమ్మెల్యే ఆదినారాయణ రెడ్డి వర్గీయుల మధ్య ఘర్షణ తలెత్తడంతో ఈ కవాతు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎవరైనా అవాంఛనీయ ఘటనలు, ఘర్షణ వాతావరణం నెలకొల్పితే కఠిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్‌బి సీఐ హేమకుమార్, ముద్దనూరు సీఐ దస్తగిరి, జమ్మలమడుగు సీఐ లింగప్ప, స్పెషల్ పార్టీ పోలీసులు, అలాగే ముద్దనూరు పోలీస్ సిబ్బంది కవాతు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## రంగమ్మ చెరువును శుభ్రం చేయాలి



రంగమ్మ చెరువు

**పెనగలూరు,అక్టోబర్ 19,ప్రభాతవవార్త :**
మండలంలోని పి కొత్తపల్లె గ్రామానికి దిగువన ఉన్నటువంటి రంగమ్మ చెరువును పునరుద్ధించాలని ఆగ్రామ ప్రజలు కోరుతున్నారు. వివరాల్లోనికి వెళితే గత కొన్ని సంవత్సరాలుగా రంగమ్మ చెరువు పట్ల అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. చెరువు మొత్తం కలుపు మొక్కలతో, నానా చెత్తా, చెదారంతో నిండి ఉన్నదని దీనిని శుభ్రం చేస్తే కలుపు మొక్కలతో శుభ్రం చేస్తే పశువులు త్రాగడానికి నీరు, మత్సకారులకు చేపలు పట్టుకొవడానికి వీలుగా ఉంటుందని తెలిపారు. అలాగే శుభ్రం చేయడం వల్ల చుట్టు ప్రక్కల దోమలు లేకుండా ఉంటుందన్నారు. ఇప్పటికైనా గ్రామ పంచాయితీ కార్యదర్శి గ్రామ పారిశుద్యం దృష్ట్యా రంగమ్మ చెరువును శుభ్రం చేసి పునరుద్దిరిస్తే బాగుంటుందని గ్రామ ప్రజలు తెలియజేశారు.

## రైల్వే అండర్ బ్రిడ్జి వద్ద చిక్కుకున్న అంబులెన్సు



రైల్వే అండర్ పాస్ బ్రిడ్జి వద్ద చిక్కుకున్న ఐటీబీపీ అంబులెన్సు

**పీలేరు, అక్టోబరు 19 ప్రభాతవార్త:**
పట్టణంలోని రైల్వే అండర్‌బ్రిడ్జి వద్ద ఐటీబీపీ అంబులెన్సు చిక్కుకుంది. దీంతో అక్కడ ట్రాఫిక్ పూర్తిగా స్తంభించి వాహనాల రాకపోకలకు గంటలు కొద్దీ అంతరాయం ఏర్పడింది. కలికిరిలోని ఐటీబీపీకి చెందిన అంబులెన్సు తమ సిబ్బందిని వైద్యపరీక్షల కోసం శనివారం పీలేరు ప్రభుత్వాసుపత్రికి తీసుకువచ్చింది. పరీక్షల అనంతరం ఐటీబీపీ అంబులెన్సు ప్రధాన రహదారిపై కాకుండా స్థానిక సాయిబాబా ఆలయం వీధిలోని రైల్వే అండర్ బ్రిడ్జి మార్గంలో తీసుకువెళ్లే క్రమంలో ఈసంఘటన చోటుచేసుకుంది. రైల్వే అండర్ పాస్ కన్నా అంబులెన్సు ఎత్తు ఎక్కువగా ఉండటంతో అండర్ పాస్ లెవల్ ఆర్చ్ వద్ద అంబులెన్సు చిక్కుకుంది. దీంతో వాహనం ముందుకు పోలేక, వెనక్కు రాలేక పోవడంతో ఆమార్గంలో వాహనాల రాకపోకలకు తీవ్ర ఇబ్బంది ఏర్పడింది. సిబ్బంది చేసేది లేక చివరికి తమ అంబులెన్సు కున్న చక్రాల నుంచి గాలి తగ్గించి వాహనాన్ని వెనక్కు తీశారు. ఈసందర్భంగా స్థానిక పోలీసులు అక్కడికి చేరుకుని వాహనాల రాకపోకలను నియంత్రించడంతో సమస్యకు పరిష్కారం లభించింది.

## గణేష్ నగర్ కాలనీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నాం

పల్లె పండుగలో 15లక్షలతో భూమిపూజ



**ప్రొద్దుటూరు, అక్టోబర్ 19, ప్రభాతవార్త:**
కొత్తపల్లి గ్రామ పంచాయతీ పరిధిలోని గణేష్ నగర్ కాలనీ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని కొత్తపల్లె పంచాయతీ సర్పంచ్ కొనిరెడ్డి శివచంద్రారెడ్డి తెలిపారు. శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న పల్లె పండుగలో భాగంగా 15లక్షల రూపాయల వ్యయంతో సీసీ రోడ్ల నిర్మాణానికి ఆయన అధికారులతో కలిసి భూమిపూజ నిర్వహించారు. అనంతరం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మరియు పంచాయతీ రాజ్ శాఖ మరియు ఉప ముఖ్యమంత్రి గ్రామీణ ప్రాంత అభివృద్ధి కోసం పల్లె పండుగ కార్యక్రమాన్ని ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నారు అన్నారు. అందులో భాగంగా ఈ ప్రాంతంలో 15లక్షలు రూపాయలతో రోడ్ల నిర్మాణానికి ప్రభుత్వం నిధులు మంజూరు చేసింది అన్నారు. అయితే ఈ నిధులు సరిపోవని పంచాయతీ నిధులు కూడ జనరల్ ఫండ్ నిధుల కింద జత చేసి రోడ్డు నిర్మాణాన్ని పూర్తి చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు దుగ్గిరెడ్డి రఘునాథ రెడ్డి, కొత్తపల్లె వార్డు మెంబర్ కొనిరెడ్డి హర్శవర్ధన్ రెడ్డి, అధికారులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## మానవ అక్రమ రవాణాను అరికట్టాలి

**మైదుకూరు, అక్టోబర్ 19,ప్రభాతవార్త:**
అమ్మ సేవా సమితి ఆధ్వర్యంలో దేశ స్థాయిలో నిర్వహిస్తున్న వాక్ ఫర్ ఫ్రీడం నిశ్శబ్ద నడక కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా విచ్చేసిన ఐసిడిఎస్ ప్రాజెక్టు సిడిపిఓ శ్రీ దేవి జెండా ఊపి ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పుట్టిన పసి కందు నుంచి వయో వృద్దుల వరకు అన్ని రకాల వయస్సుల వారు అక్రమ రవాణా గురువుతున్నారని, ప్రస్తుతం 21 శాతాబ్దంలో కూడా మనుషులు బానిసత్వం బ్రతుకుతున్నారని, వస్తువులుగా కనబడుతు మరియు అమ్మబడుతున్నారని ఇంటర్నేషనల్ లేబర్ ఆర్గనైజేషన్ 2024 ప్రకారం ప్రపంచవ్యాప్తంగా 49.6 మిలియన్ మంది ప్రజల అవయవాల దోపిడికి గురవతూ, లైంగిక వేధింపులు, శ్రమ దోపిడి, బలవంతపు వివాహాలతో సహా వివిధ రకాల ఆధునిక మానిసత్వంలో చిక్కుకొని ఉన్నారని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ప్రతి 150 మందిలో ఒక్కరు బానిసలుగా బ్రతుకుతున్నారని, ప్రధానంగా లైంగిక దోపిడికి మహిళలు,బాలికలు చిన్నారులే బలి అవుతున్నారని అబ్బాయిలు బలవంతపు శ్రమదోపిడి గురువతున్నారని అన్నారు. మానవ అక్రమ రవాణా లేని సమాజం కోసం మనం అందరూ కలిసి పని చేయాలని అన్నారు.ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండి, ఎవరైనా మనావ అక్రమ గురైతే 1098,181 హెల్ప్ లైన్ నెంబర్లకు ఫోన్ చేసి ఫిర్యాదు చేయవచ్చని అన్నారు.ఈ కార్యక్రమంలో నల్లటి టీ షర్ట్లు ధరించి ప్లకార్డులు చేతబట్టి 200 మంది విద్యార్థుల చే నిశ్శబ్ద నడకను నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో అమ్మ సేవా సమితి అధ్యక్షుడు వాగ్దాడం శివ శంకర్, స్వచ్చంద సంస్థ ప్రతినిధులు కిన్నెర ప్రసన్న కుమార్, ఇమ్మిడి శెట్టి సతీష్ బాబు, సుబ్బు, విజయ్ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గంగాభవాని, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.




## సమస్యలు తీర్చడమే సర్పంచుల ధ్యేయం



**వీరబల్లి, అక్టోబర్ 19,ప్రభాతవవార్త :**
ప్రజల సమస్యలను తీర్చడమే సర్పంచుల, వార్డు మెంబర్ల, ముఖ్య ధ్యేయం అని ఉమ్మడి కడప జిల్లాల జిల్లా పరిషత్ డిప్యూటీ సీఈఓ పి.మైధిలి తెలిపారు. శనివారం ఆమె ఎంపీడీఓ కార్యాలయంలో నిర్వహిస్తున్న సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు మెంబర్ల శిక్షణా శిబిరంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ శిక్షణా తరగతులలో నేర్చుకున్న విషయాలను క్షుణ్ణంగా గమనించి ప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజల సమస్యలను తీర్చాలన్నారు. వచ్చిన నిధులతో గ్రామాలలో మౌళిక వసతులు కల్పించాలన్నారు. మట్లి సర్పంచ్ నాగార్జునా చారి, తాటి గుంటపల్లె సర్పంచ్ గోపీనాథ్ రెడ్డి, దిగువ చారపల్లె సర్పంచ్ రవి, పంచాయితీ ల సమస్యలను నిధులపై ఉన్న కొరతలను ఆమె దృష్టికి తీసుకుపోయారు. గతంలో తాము చేసిన పనులకు బిల్లులు రాలేదని వారు వాపోయారు. అర కొర నిధులతో గ్రామాలలో నెలకొన్న మౌళిక వసతులు ఎలా తీర్చాలని ఆమెను ప్రశ్నించారు. అనంతరం జెడ్పీ డిప్యూటి సీఈఓను మండల నాయకులు, అధికారులు శాలువాలతో బొకేలతో సన్మానించారు. ఈ కార్యక్రమమంలో ఎంపీపీ గాలివీటి రాజేంద్రనాధ రెడ్డి, ఎంపీడీఓ నూర్జహాన్, ఈవోపిఆర్‌డి రామచంద్రా రెడ్డి, గ్రామ కార్యదర్శులు, సర్పంచులు, ఉప సర్పంచులు, వార్డు వెంబర్లు, తదితరులు పాల్గొన్నారు.

## డిస్లేక్సియా అవగాహన ర్యాలీ




**చిట్వేలి, అక్టోబరు 19, ప్రభాతవార్త:**
ప్రభుత్వం అందిస్తున్న మౌలిక సదుపాయాలను నిర్దిష్ట అభ్యసన వైకల్యం ఉన్న పిల్లలందరూ తప్పక ఉపయోగించుకోవాలని విద్యాశాఖ అధికారులు కోదండ నాయుడు, ఈశ్వరయ్యలు అన్నారు. డిస్లెక్సియా మాసోత్సవంలో భాగంగా శనివారం వాక్ ఫర్ డిస్లెక్సియా అవగాహన ర్యాలీని ఎంపీపీఎస్ మెయిన్ స్కూలులోని భవిత కేంద్రంలో నిర్వహించారు. ప్రభుత్వం కల్పిస్తున్న వివిధ రకాల సేవలను, ప్రత్యేక అవసరాలను పిల్లలందరూ సద్వినియోగం చేసుకోవాలని ప్రత్యేక ఉపాధ్యాయులు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎల్ఎఫ్ఎల్ టీచర్ విజయకుమారి, భవిత సెంటర్ ఉపాధ్యాయులు వెంకట సుబ్బయ్య, శిరీష, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## ఈనెల 31 వరకు గడువు పెంపు



**రాయచోటి, అక్టోబరు 19, ప్రభాతవార్త:**
ఏపీ ఓపెన్ స్కూల్స్ ప్రవేశాలకు ఈ నెల 31వ తేదీతో గడువు ముగుస్తుందని అన్నమయ్య జిల్లా విద్యావాఖాధికారి శివప్రకాష్‌రెడ్డి, ఓపెన్ స్కూల్స్ జిల్లా కోఆర్డినేటర్ కొండూరు శ్రీనివాసరాజులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఓపెన్ స్కూల్స్‌లో ప్రవేశాల గడువు పెంచాలంటూ అన్ని వర్గాల నుంచి వచ్చిన విజ్ఞప్తి మేరకు ఏపీ ఓపెన్ స్కూల్స్ డైరెక్టర్ నాగేశ్వరరావు స్పందించి ముగిసిన గడువును ఈనెల 31వ తేదీ వరకు పొడిగించాలని తెలిపారు. ఎటువంటి అపరాధ రుసుము లేకుండా ఈనెల 25వ తేదీ వరకు దరఖాస్తు చేసుకోవచ్చని చెప్పారు. రూ.200 అపరాధ రుసుంతో ఈనెల 26 వరకు ఈనల 30, 31 తేదీలలో రూ.500 అపరాధ రుసుంతో దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. ఓపెన్ స్కూల్స్ ద్వారా పదో తరగతి, ఇంటర్‌లో ప్రవేశం పొందాలనుకునే వారు సమీపంలో ఓపెన్ స్కూల్స్ అధ్యయన కేంద్రం ద్వారా కానీ, జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలం ద్వారా కానీ జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ద్వారా జిల్లా విద్యాశాఖాధికారి కార్యాలయం ద్వారా సంప్రదించి ప్రవేశం పొందవచ్చని వారు తెలిపారు.

## శ్రీవారికి విశేష పూజలు

**బద్వేలు అర్బన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:**



పట్టణంలోని సిద్దవటం రోడ్డులో వెలసిన శ్రీ మహాలక్ష్మి గోదాదేవి సహిత శ్రీ వెంకటేశ్వరస్వామి, అభయాంజనేయ స్వామి దేవాలయంలో శనివారం ఆలయ పూజారి వీరేశాచార్యులు ఆధ్వర్యంలో వేంకటేశ్వర స్వామికి అభిషేకం, కుంకుమార్చన, పూజ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ప్రత్యేక ఉభయదాతలుగా మార్కెట్‌యార్డు మాజీ డైరెక్టర్ పబ్బతి చంద్రశేఖర్, సతీమణి వసంతలక్ష్మి,లక్ష్మినారాయణరెడ్డి, సతీమణి స్వర్ణ, వెంకటేష్ సతీమణి నారాయణమ్మ, కొనతాలపల్లె శ్రీనివాసరావు సతీమణివెంకటలక్ష్మి కుటుంబ సభ్యులకు స్వామివారి సన్నిధిలో విశేష పూజలునిర్వహించి తీర్థ ప్రసాదాలు అందజేశారు. కోరిన కోర్కెలు తీర్చే వెంకటేశ్వర స్వామి వారిని పలువురు భక్తులు భక్తి, శ్రద్దలతో స్వామివారినిదర్శించుకుని తమ మొక్కులను తీర్చుకున్నారు. అనంతరం ఆలయనిర్వాహకులు వి.వి.రమణ పలువురు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ మేనేజర్ రమణ, భక్తులు పాల్గొన్నారు.

## జాతీయ స్థాయి గణితంలో విద్యార్థిని ప్రతిభ



శ్రీహసిని

**మదనపల్లె, అక్టోబర్ 19 ప్రభాతవార్త :**
మండలంలోని రెడ్డివారిపల్లె మోడల్‌స్కూల్‌లో పదవ తరగతి చదువుతున్న విద్యార్థిని శ్రీహసిని 2024 లో జాతీయ స్తాయి ఆల్ ఇండియా బాలికల మ్యాథ్స్ స్కూటర్ క్యాంపు అనే అన్‌లైన్ నేషనల్ పరీక్షకు ఎంపికైనట్లు ప్రిన్సిపాల్ మూర్తి తెలిపారు. శనివారం ఆయన మాట్లాడుతూ విద్యార్తిని జాతీయ స్థాయిలో గణితంలో ముందంజులో రావడంతో వారం రోజులు పాటు బెంగుళూరులో ఉచితంగా గణితంపై శిక్షణ ఇవ్వడంతో పాటు మూడు నెలలు పాటు ఆన్‌లైన్‌లో ఉచితంగా శిక్షణ ఇస్తారని తెలిపారు. మోడల్‌స్కూల్ నుంచి ఈ విద్యార్థిని ఎంపిక కావడంపై తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు హర్షం తెలిపారు.

## మైనర్‌బాలికపై హత్యాయత్నానికి పాల్పడిన వారిపై చర్యలు తీసుకోవాలి

:ఎమ్మెల్యే డాక్టర్ సుధ

**గోపవరం, అక్టోబర్ 19 ప్రభాతవార్త:**
గోపవరం మండలం సెంచరీ ప్లైవుడ్ సమీపంలో దస్తగిరమ్మ అనే బాలికపై నిప్పంటించిన ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఎమ్మెల్యే డాక్టర్ సుధ పేర్కొన్నారు. సంఘటన గురించి తెలిసిన వెంటనే ఆమె కడప రిమ్స్‌కు చేరుకుని బాధితురాలి పరిస్థితిపై ఆరాతీశారు. అనంతరం బాధితురాలు దస్తగిరమ్మకు మెరుగైన వైద్య సేవలందించాలని డాక్టర్‌ను కోరడంతో పాటు ఘటనపై పోలీసులద్వారా పూర్తి వివరాలు తెలుసుకున్నారు. వీలైనంతత్వరగా నిందితుడిని పట్టుకుని చట్టపరంగా శిక్షించేలా చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. బాధిత కుటుంబానికి న్యాయం జరిగేలా చూడాలని ఎస్పీని కోరినట్లు ఆమె తెలిపారు.



## విలువైన పోషకాల ప్రదాయిని మునగ చెట్టు

**చిట్వేలి, అక్టోబరు 19, ప్రభాతవార్త:**
ఔషధ గుణాలతో పాటు ఆరోగ్యాన్నిచ్చే ప్రకృతి వరప్రసాదం మునగ చెట్లు అని ఐసీడీఎస్ సీడీపీవో రాజేశ్వరి అన్నారు. శనివారం చిట్వేలి ప్రాజెక్టు పరిధిలోని 144 ఐసీడీఎస్ కేంద్రాలలో సామాజిక వేడుకలను ఘనంగా నిర్వహించారు. మిట్టపల్లి హెచ్‌డబ్ల్యూ ఐసీడీఎస్‌లో జరిగిన మేరింగా ఫెస్టివల్‌లో సీడీపీవో పాల్గొన్నారు. ఆమె మాట్లాడుతూ విటమిన్ ఏ, సి పుష్కలంగా ఉండే మునగాకులో కాల్షియం, ఐరన్, పాస్పరస్ అధికంగా ఉంటుందన్నారు. ఆయుర్వేదంలో 300కు పైగా వ్యాధులు నయం చేయడంలో ఔషధిగా మునగను వాడుతున్నారన్నారు. పాలకంటే 18 రెట్లు అధిక కాల్షియం ఉన్న మునగాకు తినడం వల్ల శరీరంలో కొవ్వు తగ్గి రోగ నిరోధక శక్తి పెరుగుతుందన్నారు. అంతేకాకుండా డయాబెటిక్, అల్సర్, క్యాన్సర్ లాంటి దీర్ఘకాలిక వ్యాధులు నిరోధకంగా పనిచేస్తుందన్నారు. శరీరంలో రక్త, కిడ్నీల శుద్ధికి థైరాయిడ్, పీసీఓడీ, శ్వాసకోశ వ్యాధుల లాంటి జబ్బులకు చకకని ఔషదంగా పనిచేస్తుందని సీడీపీవో తెలిపారు. ప్రత్యేక మునగ వంటలను పిల్లలకు, తల్లులకు తినిపించారు. నగిరిపాడులో గ్రేడ్-1 సూపర్‌వైజర్ వసుంధరమ్మ, మార్గోపల్లిలో గ్రేడ్-2 సూపర్‌వైజర్ సురేఖ రాణి, పెనగలూరు మండలంలో గ్రేడ్-1 సూపర్‌వైజర్లు విజయకుమారి, విశాలాక్షి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ వర్కర్లు, హెల్పర్లు, తల్లులు పిల్లలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలి

**బద్వేలు అర్బన్, అక్టోబర్ 19 ప్రభాతవార్త:**
ప్రజలకు నాణ్యమైన ఆహారాన్ని అందించాలని మున్సిపల్ కమిషనర్ వాకమళ్లనరసింహారెడ్డి అన్నారు. శనివారం అన్న కేంటిన్‌ను మున్సిపల్ కమిషనర్ నరసింహారెడ్డి తనిఖీ చేశారు. అక్కడ ఆహారాన్ని రుచి చూశారు. ప్రజలకు అందజేసే ఆహారంలో పరిశుభ్రత పాటించాలని ప్రతి రోజు అన్నకేంటిన్ ప్రాంగణం పరిశుభ్రంగా ఉండేలా చూసుకోవాలన్నారు. ప్రభుత్వ నిబంధనల మేరకు సమయపాలన పాటిస్తూ ప్రజలకు మెరుగైన వసతులు కల్పించాలని, అలాగే ప్లేట్లను పరిశుభ్రంగా ఉంచాలని వచ్చిన వారిని గౌరవిస్తూ వారికి అవసరమైన ఆహారాన్ని అందించేలా చూడాలన్నారు. సిబ్బంది సమయపాలనా తప్పక పాటించాలని పలువురికి సూచించారు.



## హెచ్‌ఐవి ఎయిడ్స్‌పై అవగాహన సదస్సు

**పీలేరు, అక్టోబరు 19 ప్రభాతవార్త:**
ఆంధ్రప్రదేశ్ ఎయిడ్స్ నియంత్రణ సంస్థ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ సంస్థ శనివారం కోర్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో పీలేరు జడ్పీహెచ్ఎస్ కోటపల్లె నందు హెచ్‌ఐవి, ఎయిడ్స్ పట్ల ప్రజలకు అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారుమాట్లాడుతూ సమాజంలో హెచ్‌ఐవి, ఎయిడ్స్ పట్ల ప్రజలందరూ అవగాహన కలిగి ఉండాలని కోర్ స్వచ్ఛంద సంస్థ ప్రతినిధులు తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఎయిడ్స్ కంట్రోల్ సొసైటీ ఆదేశాల మేరకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ జిల్లా ఎయిడ్స్ నివారణ, నియంత్రణ యూనిట్, కోర్ వలంటరీ ఆర్గనైజేషన్ సహకారంతో శనివారం మీకు తెలుసా ..? అనే పేరుతో హెచ్‌ఐవి, ఎయిడ్స్‌పై ప్రజలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రజలకు హెచ్‌ఐవి ఎయిడ్స్ గురించి అవగాహన కల్పించారు. హెచ్‌ఐవి, ఎయిడ్స్ పట్ల వివక్ష చూపవద్దని, వారు ప్రశాంతంగా జీవించడానికి సహకరించాలని తెలియజేశారు. హెచ్‌ఐవి, ఎయిడ్స్ రాకుండా ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో హెచ్‌ఐవి ఎయిడ్స్ ప్రివెన్షన్ యాక్టు 2017 అలాగే హెచ్‌ఐవి, ఎయిడ్స్ గురించి మరిన్ని వివరాలకు 1097 నెంబరుకు కాల్ చేయాలని వివరించారు. ఈ కార్యక్రమంలో కోర్ స్వచ్ఛంద సేవా సంస్థ ఔట్‌రీచ్ వర్కర్లు రాజమ్మ, షర్మిల, రెడ్డిరాణి తదితరులు పాల్గొన్నారు.




విద్యార్థులకు హెచ్‌ఐవి, ఎయిడ్స్‌పై అవగాహన కల్పిస్తున్న దృశ్యం